18 సంవత్సరాలు
సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శనివారం 02 నవంబర్ 2024 : పేజీలు 8

## మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు : ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి




జమ్మలమడుగురూరల్ మెజర్న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజవర్గం శాసనసభ్యులు చదిపిరాళ్ళ ఆదినారాయణరెడ్డి , జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చపిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అతిథి సింగ్ జమ్మల మడుగులోని ముద్దనూరు రోడ్డులోని నానుబాల ఎల్లప్ప ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కొరకు మహిళల వంటింటి కష్టాలను గుర్తించినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం ద్వారా వివిధ రకాల వృత్తుల వారికి ఉపాధి కల్పించడంతోపాటు రుణ సౌకర్యం కూడా కేంద్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిందని తెలియజేశారు. అనంతరం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ భూపేష్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డుదారుల కొరకు పేదరిక రేఖకు దిగువన ఉన్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. అధికారులు, మహిళలు, ఎన్డీఏ కూటమినాయకులు, కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.

### వైసీపీకి మద్దతు ఇచ్చారని

## ఆస్తులు ధ్వంసం చేస్తారా..

**ఇదేనా ప్రజా పాలన.. కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే ..ఎమ్మెల్సీ..**



బద్వేల్, మేజర్న్యూస్ : బద్వేల్ నియోజకవర్గంలోని బి. కోడూరు మండలంలోని తంగేడి పల్లెలో వైసిపి పార్టీకి మద్దతు ఇచ్చారని టిడిపి నేతలు దౌర్జన్యం చేసి వారి ఆస్తులు ధ్వంసం చేయడం మేనా ప్రజాపాలన ఈ దాడులుదేనికి సంకేతం అన్నారు. వైసీపీ కార్యకర్తకు చెందిన ఆస్తులు ధ్వంసంచేసిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి శుక్రవారం బాధితులను పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా ప్రభుత్వ హయాంలో ఇలాంటి దాడుల సంస్కృతి లేదని ఈ దాడుల సంస్కృతి కూటమి ప్రబుత్వంలో మొదలైందన్నారు. వైసీపీ పార్టీకి మద్దతుఇచ్చి ఏజెంటుగా కూర్చున్నారని ఒకే ఒక నెపంతోఎన్నో ఏళ్ల భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటూన్న కోడూరు మండలంలోని తంగేడి పల్లె గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్య, వెనుకబడిన వర్గాలకు చెందిన రైతు. అతని కుటుంబం భార్య, ముగ్గురు కుమారులు 5ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. 2008 నుండి భూమిని సాగు చేస్తూ, ఇటీవల ఆరు సంవత్సరాలుగా 6లో

### రెడ్డి గారి ముందు

# పెను సవాళ్లు



తెలుగుదేశం పార్టీ

- ఇన్చార్జిలపై ఫిర్యాదులు వెల్లువెత్తేనా?
- సరైన వేదిక కోసం ఎదురుచూస్తున్న అసంతృప్తులు
- ఆదివారం రాయచోటిలో గళం విప్పేందుకు సిద్ధం
- కొందరు ఇన్చార్జిలపై కార్యకర్తలు ఆగ్రహం
- అన్నమయ్య జిల్లాలో పలు నియోజకవర్గాలలో కార్యకర్తలు అసంతృప్తి
- ఇన్చార్జి మంత్రి ఎదుట తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నశ్రేణులు
- మరి కార్యకర్తలకు అవకాశం దొరికేనా?

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ పార్టీ అధికారం లోకి వచ్చి నాలుగు నెలలు దాటిపోతుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ దెబ్బకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న వారు పార్టీ వచ్చాక ఏదో గొప్పగా బతికేస్తాం పార్టీ అండగా ఉంటుందని ఎంతో ఆశపడ్డారు. అయితే వచ్చిన కొన్ని నెలల్లోనే ఆ ఆశలు ఆవిరి అయిపోయినట్లు స్వయంగా అనేక మంది కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు ప్రధాన కారణం ఆయా నియోజకవర్గాలలోని ఎమ్మెల్యేలు, ఇన్చార్జులు, ఇతర నాయకుల తీరుతో కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు. ఏ పని కోసం వెళ్లిన, ఏ సమస్య చెప్పిన నెలలు తరబడి తిప్పించుకుంటున్నారు కానీ పని మాత్రం చేయడం లేదని, దీనికి తోడు పార్టీ పుట్టినప్పటి నుండి పనిచేసిన వారికి ప్రాధాన్యత లేకుండా పోయిందని ఇప్పటికే అనేకమంది బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో ఒకటి రెండు నియోజకవర్గాలలో తప్ప మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోనూ నాయకుల మధ్య సఖ్యత లేదని అందరికీ తెలిసిన విషయమే. ప్రస్తుతం టిడిపి కార్యకర్తలు తాము అధికార పక్షంలో ఉన్నామా లేక ప్రతిపక్షంలో ఉన్నామా అనే 4లో

# బెల్ట్ తీసేందుకు సిద్ధం

**ఎవరు ఎక్కువ ఇస్తే వారికే ...సిండికేట్ అయితే పండగే... లేదంటే పోటాపోటీ**
**గ్రామ గ్రామాన మద్యంపాలసీ పెట్టనున్న వైన్‌షాప్ యజమానులు**
**నిబంధనలను కట్టుదిట్టం చేసే సత్తా అధికారులకుందా?**



ప్రస్తుతం పెద్ద పెద్ద బడా వ్యాపారులు కూడా ఆసక్తిగా చేస్తున్న వ్యాపారం ఏమైనా ఉందా అంటే అది ఒకటి మందు,రెండు ఇసుక. ఇసుక ఉచితం కావడంతో అందరు ఇప్పుడు మందు వ్యాపారం పై భారీగా ఆశలు పెట్టుకున్నారు. అది ఎంతలా అంటే మొన్న టెండర్ల సమయం లోనే మద్యం వ్యాపారానికి ఎంత క్రేజ్ ఉందో అర్థం అయ్యింది.అయితే ఇప్పుడు షాపులు దక్కించుకున్న వారు ఆదాయం కోసం నిబంధనలు తుంగలో తొక్కి గ్రామ గ్రామాన బెల్ట్ తీసేందుకు సిద్ధమయ్యారు. వార్త 4లో

## పిల్లోళ్ల బియ్యం...పక్కదారి...!?

**పట్టపగలే ఆటోలో హాస్టల్ బియ్యం రవాణా**
**పిల్లలకు భోజనం నిల్..సిబ్బందికి ఫుల్**



పోరుమామిళ్ల రూరల్, మేజర్న్యూస్ : మేము పిల్లోళ్ల బియ్యం అక్రమంగా అమ్ము కుంటాం..మమ్ములను అడిగే ధైర్యం చేయగలిగేవాళ్ళు, అడ్డుచెప్పే వాళ్ళు ఉన్నారా..? మాకున్న దన, కండ, రాజకీయ బలానికి తట్టుకుంటారా అన్న ధీమాతో పట్టపగలే బహిరంగంగా యథేచ్ఛగా హాస్టల్ నుండి తలుపులు తీసి ఆటోలో అక్రమ రవాణా సాగిస్తున్న ఎవరు ఏమనలేని పరిస్థితి అక్కడ చోటుచేసుకుంది.ఎవరు ఎటుపోతే మాకేంటి, ఏపిల్లలు ఏమైతే మాకేంటి హాస్టల్లో పిల్లలు ఉన్నా, లేకున్నా, కడుపునిండినా, నిండకున్నా మాకనావసరం మాకు కావాల్సినదల్లా మాజోబులు, బ్యాగులు కరెన్సీతో నిండితేచాలు అన్న రీతిలో ఇక్కడి 8లో

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమం

### పొట్టి శ్రీరాములకు ఘన నివాళులర్పించిన పురపాలక సిబ్బంది



పులివెందుల, మేజర్‌న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ రాముడు మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్,వైస్ చైర్మన్ ఎస్ హాఫీ జుల్లాతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, జేఏసీ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, కో ఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్ ఖాదర్, పురుషోత్తం డేనియల్, తోటం శెట్టి హరి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ , సీడాప్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆధ్వర్యంలో నవంబర్ 1న జాబ్ మేళాను గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మైదుకూరు నందు నిర్వహించబడినది. ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధి కల్పనా అధికారి సురేష్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి, హాజ రయ్యారు. జిల్లా ఉపాధి కల్పనా అధికారి సురేష్ కుమార్, మాట్లాడుతు జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, తమ గ్రామాలలోనే ఉద్యోగాలు కావాలని, తక్కువ జీతం అని నిరుత్సాప పడవలసిన అవసరం లేదని ప్రారంభంలో కొన్ని ఒడిదుడుకులను తట్టుకొని అపార అనుభవాన్ని సంపాదించిన తర్వాత మంచి జీతభత్యాలతో పాటు హొదా కూడా లభిస్తుంది అని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళాలు ప్రతి నెల జిల్లాలోని ప్రతి ఒక్క నియోజకవర్గంలో జరుగుతుంది కనుక ఉద్యోగార్థులు మొదట స్కిల్ హబ్ నిర్వహించే వివిధ సర్టిఫికెట్ కోర్సులలో సరైన శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు అవకాశాలు మెండుగా ఉన్నాయని కనుక అందుబాటులో ఉన్నటువంటి వివిధ రకాల కోర్సులను నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం చాలా అవసరమని అని వివరించారు. ఈ కార్యక్రమానికి డైకిన్ ప్రతినిధి హరి ప్రసాద్, కీర్తన ఫైనాన్స్ ప్రతినిధి ఉగ్ర నరసింహులు మరియు టోరా టెక్నాలజీస్ సంస్థల అధికారులు హాజరయ్యారని ఆయన వివరించారు. మొత్తం 57 మంది అభ్యర్థులు హాజరు కాగా అందులో 21 మంది సెలెక్ట్ అయ్యారు.

## అమరజీవి ఆత్మ త్యాగం - ఆంధ్రులకు అంకితం

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి



కడప సిటి మేజర్ న్యూస్: పొట్టి శ్రీరాములు మద్రాస్ ప్రెసిడెన్సీలో తెలుగు ప్రజల ప్రయోజనాలను కాపాడటానికి, ఆంధ్రుల సంస్కృతిని నిలుపుకోవడానికి అమరజీవి పొట్టి శ్రీరాములు గట్టి ప్రయత్నం చేశారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి అన్నారు. ఈ లక్ష్యంతో ఆంధ్ర ప్రాంతాన్ని మద్రాస్ ప్రెసిడెన్సీ నుండి విడదీయమని, మద్రాస్ను రాజధానిగా ఉంచి భాషాపరంగా ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయమని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడానికి ప్రయత్నించారని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన 56 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారని కొనియాడారు.

# పింఛన్ పంపిణీలో పాల్గొన్న ఎంపిడిఓ దివిజ సంపతి



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఏర్పడ్డాక సూపర్ సిక్స్ పథ కాలలో ముఖ్యమైన పథకం సామాజిక పెన్షన్లను రూ.3000 నుండి రూ. 4000 లకు పెంచడం. పెంచడమే కాకుండా వాలంటీర్ల సహాయం లేకుండా సచివాలయ ఉద్యోగులతో లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీని పక ద్బందీగా నిర్వహిస్తుంది. దీపావళి సందర్భంగా నిన్న బ్యాంకులు సెలవు అయినప్పటికీ నగదుకి ఇబ్బంది కలగకుండా ముందు రోజే బ్యాంకుల నుండి నగదును సిద్ధం చేసుకుని ఖాజీపేట మండలంలో 1వ తారీఖు వేకువజాము నుండే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టారు. ఖాజీపేట సచివాల యం-2 పరిధిలో ఎంపిడివో దివిజ సంపతి స్వయంగా దగ్గరుండి పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. మండలంలో పెన్షన్ల పంపిణీ తీరుతెన్నులని ఎప్పుటికప్పుడు గమనిస్తూ ఈఒక్కరోజే 94 శాతం పైగా పెన్షన్ల పంపిణీ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నారు. నవంబర్ నెలకి సంబంధించి ఖాజీపేట మండలంలో మొత్తం 7329 మంది లబ్ధిదారులకు గాను 3 కోట్ల 15 లక్షల రూపాయలు మంజూరు కాగా దాదాపు 6900 మందికి పైగా లబ్ధిదారులకు 2కోట్ల 90లక్షల రూపాయల సొమ్ముని పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ దివిజ సంపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట-2 సచివాలయ సెక్రటరీ తులసీకుమార్ రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలతలు పాల్గొన్నారు.

# నెలాఖరు రోజుల పాటు 30 యాక్టు అమలు

### డిఎస్పీ వెంకటేశ్వర్లు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :నవంబర్ నెల ఒకటో తేదీ నుంచి 30 వ తేదీ వరకు కడప పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని కడప డీ.ఎస్పీ ఏ. వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలంటే 24 గంటల ముందు లిఖితపూర్వకంగా పోలీసు వారికి అర్జి ఇచ్చి వారి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. అలా కాని పక్షములో చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని కడప డి.ఎస్పీ హెచ్చరించారు.

## కరువు మండలాలుగా ప్రకటించాలి

### రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్ రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: జిల్లాలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో ఖరీఫ్ సీజన్ అంతట వర్షాలు లేక కరువుతో అల్లాడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి, వేరుశనగ, కంది, మినుము, వరి పంటలు పూర్తిగా ఎండిపోయాయి.. దీంతో రైతులు పంటను దున్నేసినట్లు తెలిపారు. ఇసారి రబీలో ఎదో ఒక పంట సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారని, ప్రభుత్వం కరువు మండలాల కింద ప్రకటిస్తే పంట నష్టపోయిన రైతులు బ్యాంకు ద్వారా రీషెడ్యూల్ మంజూరు అవుతాయన్నారు. దీంతో పెట్టుబడి సాయం లభిస్తుందన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చి రైతులను ఆదుకోవాలని కోరారు.

# రైతు బజారును పరిశీలించిన కమిషనర్ మనోజ్ రెడ్డి



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : కడప కమిషనర్ ఎం. మనోజ్ రెడ్డి శుక్రవారం ఉదయం రైతు బజార్, 25వ డివిజన్ రాధాకృష్ణ నగర్, మరియు మున్సిపల్ గ్రౌండ్ ప్రాంతాల్లో శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో మరియు నగరపాలక సిబ్బందితో కలిసి పరిశీలన చేపట్టారు. రైతు బజార్‌లో పరిశీలన సందర్భంగా, కమిషనర్ శుభ్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, ప్రజలు ఎక్కువగా సంచరించే ఈ ప్రాంతంలో చెత్తను తక్షణమే శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ అధికారులను ఆదేశించారు. శుభ్రతలో నాణ్యత కాపాడేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. 25వ డివిజన్ రాధాకృష్ణ నగర్‌లో జరుగుతున్న పింఛన్ పంపిణీ కార్యక్రమంలో కూడా కమిషనర్ పాల్గొన్నారు. లబ్దిదారులకు పింఛన్ అందించడం నిరంతరంగా ఉండాలని, ఎటువంటి ఆలస్యం తగదని సచివాలయ, నగరపాలక సిబ్బందికి ఆదేశించారు. అనంతరం మున్సిపల్ స్టేడియం ప్రాంతాన్ని సందర్శించిన కమిషనర్, అక్కడ జరుగుతున్న పనులను సమీక్షించారు. ఆర్మీ రిక్రూట్మెంట్ కోసం చేపడుతున్న పనులు సమయానికి పూర్తిచేసేలా ఇంజనీరింగ్ విభాగం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తులతో ర్యాలీ

### సంఘీభావం తెలిపిన డి.ఎస్.పి మురళి నాయక్



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని పులివెందుల డి.ఎస్.పి మురళి , సీఐ ,ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన రహదారుల గుండా కొవ్వొత్తులతో ర్యాలీ పూల అంగళ్ళ సర్కిల్ వద్దకు వెళ్లి మానవహారంగా ఏర్పడి పోలీస్ అమరవీరులకు సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మురళి నాయక్ మాట్లాడుతూ సమాజంలో పోలీసుల యొక్క పాత్ర ఎంతో విలువైనది,ఉన్నతమైనది. ఎక్కడ ఏ సంఘటన జరిగినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలను సమాజాన్ని సక్రమమైన బాటలో నడపడానికి ఒక రక్షణ వ్యవస్థగ ఉంటూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేయగలిగే ఒకే ఒక వ్యవస్థ మన పోలీసులు అని మనమందరం అమరవీరుల పోలీసులకు,వారి కుటుంబాలకు రుణపడి ఉండాలని డి.ఎస్.పి మురళి తెలియజేస్తూ.జోహార్ జోహార్ అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 94 శాతం పింఛన్ల పంపిణీ



ముద్దనూరు, మేజర్ న్యూస్: ముద్దనూరు మండలం వ్యాప్తంగా 94. 87% పింఛన్లు పంపిణీ చేసినట్లు ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి తెలిపారు. దీని ప్రకారం పింఛన్ల పంపిణీలో ముద్దనూరు మండలం జిల్లాలో టాప్ 13వ పొజిషన్లో ఉన్నట్లు వివరించారు. ఒకటవ తేదీ సందర్భంగా ఉదయం నుంచి పింఛన్ల పంపిణీకి శ్రీ కారాన్ని చుట్టినట్లు తెలిపారు. మిగిలిన ఆరు శాతం పింఛన్లను నేడు పంపిణీ చేస్తామని తెలిపారు

# కురవంక పంచాయతీని అన్నివిధాలా అభివృద్ధి చేస్తాం

### - ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : కురవంక పంచాయతీని ఆదర్శవంతంగా అభివృద్ధి చేద్దామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం పంచాయతీ పరిధిలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా సర్పంచ్ పసుపులేటి చలపతి,ఉప సర్పంచ్ బైగారి భారతి నాయుడులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పంచాయతీలలో మాలిక సదుపాయాలు కల్పనకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీలను పంచాయతీలకు మహర్దశను తీసుకొచ్చేం దుకు అధిక నిధులను కేటాయిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా కురవంక పంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యతస్తున్నామన్నారు. సర్పంచ్ పసుపులేటి చలపతి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడంతోపాటు పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కితాబునిచ్చారు.అనంతరం సర్పంచ్ చలపతి మాట్లాడుతూ అభివృద్ధిలో పంచాయతీని అగ్రగామిగా నిలిపేందుకు నిర్విరామ కృషి చేస్తున్నామన్నారు. ఇందుకు అధికారుల సహకారం మరువలేనిదన్నారు. ఎమ్మెల్యే సహాయ, సహకారాలతో మున్ముందు మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భారతి, పంచాయతీ సెక్రటరీ షబానా, తులసి శ్రీనివాసులు, బివైయస్ అధ్యక్షులు పునీత్, ఆది, జగదీష్, హరి, శ్రీధర్,వార్డు నెంబర్లు పాల్గొన్నారు.

# భారతదేశ అభివృద్ధికి ఇందిరా గాంధీ సేవలు అమోఘం



మదనపల్లె,మేజర్ న్యూస్ : గరిబీ హఠావో నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్.రెడ్డీ సాహెబ్ ఆద్వర్యంలో బెంగుళూరు బస్టాండు ఇందిరా గాంధీ సర్కిల్‌లో ఘనంగా ఇందిరా గాంధీ 40 వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహం చుట్టూ వివిధ రకాల పూలతో అలంకరించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రెడ్డీ సాహెబ్ గజమాల వేసి నివాళుర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ భారతదేశ కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని,ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని కొనియాడారు. స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి అందించిన నిరుపమానసేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మీనాకుమారి, నిమ్మనపల్లి మండల అధ్యక్షులు ముబారక్‌ఖాన్, డాక్టర్ ఎస్.కేబాషా, సోమశేఖర్, గుర్రంకొండ మండల అధ్యక్షులు సమీర్, గంగులప్ప, మహబూబ్ పీర్, శరత్‌కుమార్‌రెడ్డి, రవీంద్ర, మహమ్మద్‌అలీ, ఈశ్వరమ్మ, నాగరాజ, మస్తాన్, నాగరాజ, వసంత, రమ ణయ్య, నాగరాజ, ఖాసింవలి, బయ్యారెడ్డి, అర్బాజ్, సయ్యద్, సోను పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



సిద్ధవటం మేజర్‌న్యూస్ సిద్ధవటం మండలంలోని మూలపల్లె గ్రామ పంచాయతీలోని మూలపల్లె గ్రామంలో వేకువ జామునే పింఛన్ ప్రతి ఇంటి తలుపు కొట్టి అధికారులతో మమేకమై తెలుగు తమ్ముళ్లు గ్రామ పంచాయతీలో అర్హులైన ప్రతి అవ్వతాతలకు వికలాంగులకు పింఛన్ మా చేత ఇప్పించడం మా కూటమి పార్టీ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, బిజెపి నాయకులు మాకు ఇచ్చిన అపూర్వ గౌరవం అని కూటమినేతల పండుగ వాతా వరణం అంటూ ఆనంద వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, వీఆర్వో గౌస్, మామిడి వెంకటసుబ్బారెడ్డి, పంచా యతీ సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3న యుటిఎఫ్ జిల్లా మహాసభలు




నందలూరు, మేజర్ న్యూస్: అన్న మయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 3వ తేదీ ఆదివారం మదనపల్లి జిల్లా పరిషత హై స్కూల్‌లో జిల్లా స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు యూ.టీ.ఎఫ్.నందలూరు నాయకులు షేక్ రౌఫ్ బాష, కే .రమేష్ , ఎం.హరినాథ్, జీ.కృపానందం.,వై .మస్తాన్ రెడ్డి, వీ. సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు స్థానిక నందలూరు హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన మహాసభల సన్నాహక సమావేశంలో వీరు మాట్లాడుతూ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహిస్తున్నా మని పేర్కొ న్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూనిఫైడ్ పెన్షన్(యు పి ఎస్) పథకం రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని (ఒ పి ఎస్)మాత్రమే అమలు చేయాలని, జీవో నెంబర్ 117 రద్దుచేసి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని, హైస్కూల్స్‌లో తెలుగు మీడియం కొనసాగించాలని, పిఆర్సి, డిఎ, ఐఆర్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఐజయ్య, శామ్యూల్, ఇమామ్‌బాష, ఆనంద్, రెడ్డన్న, నారాయణ పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ పొట్టి శ్రీరాములదే




రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) పొట్టి శ్రీరాముల త్యాగ ఫలి తమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని వాసవి క్లబ్ వనిత క్లబ్ నాయకులు పెండ్యాల విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని యువత అమరజీవి పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి ఆంధ్ర రాష్ట్రానికి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఎన్నో దినాలు నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర అవతరణకు నిరంతరం శ్రమ పడ్డారని అన్నారు. ఈరోజు స్వేచ్ఛ వాతావరణము పొట్టి శ్రీరాములు అందించిన ఘనతనని అన్నారు. కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ నిరంజన్ బాబు, రీజినల్ సెక్రటరీ వేమ వెంకట్ కిషోర్‌బాబు, వాసవి క్లబ్ అధ్యక్షులు తిరునామలకుమార్, సత్యనారాయణ, కలువ సోమశేఖర్, గర్రె నరసయ్య, విజయలక్ష్మి పాల్గొని ప్రధాన రహదారి వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమం



ములకలచెరువు, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువు మండలం మండల పరిధిలోని రాజీవ్ కాలనీ నందు టీడీపీ సభ్యత్వ నమోదు, అవగాహన పింఛను పంపిణికార్యక్రమంలో పాల్గొన్న బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సభ్యత్వం నమోదు చేయించు కోవాలని, 100 రూపాయలతో సభ్యత్వ నమోదు చేస్తే ఐదు లక్షల ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో గుత్తికొండ త్యాగ రాజు, కేవీరమణ, నరసింహారెడ్డి, చంద్రశేఖర్, రామంజులు, గంగాదేవి, రాము, జయరాము, శ్రీనివాసులు, రాందాసు, ఈశ్వరెడ్డికార్యకర్తలు పాల్గొన్నారు .

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట పార్లమెంటు జిల్లా కార్యాలయంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వ హించడం అయినది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు విచ్చేసినారు. ఈ సందర్భంగా సాయిలోకేష్ మాట్లాడుతూ భారతదేశంలోని 500పైగా సంస్థానాలను ఏక తాటి పైకి తెచ్చి భారతదేశంను ఒక బలమైన శక్తిగా తయారు చేయడంలో ఆయన పాత్ర మరువలేనిది. రమేష్ నాయుడు మాట్లాడుతూ భారతదేశపు తొలి హెూం మంత్రిగా దేశంలో శాంతిని రక్షించడంలో ప్రముఖ పాత్ర వహించినారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సురేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి కృష్ణయాదవ్, రాష్ట్ర మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జిల్లా కార్యదర్శి నరేంద్ర రాజు,మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ, బిజెపి రాష్ట్ర నాయకులు సుబ్బా రాయుడు, బిజెపి నాయకులు హిమగిరియాదవ్, ప్రసాద్ రెడ్డి, తోట రామయ్య, రాష్ట్ర మోర్చానాయకులు రమణయ్య, హరిప్రసాద్, కృష్ణయ్య రమణయ్య పాల్గొన్నారు.

# నూతన టెక్నాలజీలతో పుష్కలమైన ఉద్యోగ అవకాశాలు

### - ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సెమినార్



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణం సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నందు ఈసీఈ డిపార్ట్మెంట్ వారు శుక్రవారం డిస్కొవర్ ది ఫ్యూచర్ టెక్నాలజీస్ మీద సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్.ఆంజనేయులు టీం లీడర్, వాల్‌మార్ట్ టెక్నాలజీస్ వారు తన ప్రసంగంతో విద్యార్థులను మోటివేషన్ చేశారు. ఈ సెమినార్ ముఖ్య ఉద్దేశం ఏమనగా పరిశ్రమ విద్యార్థుల నుండి సబ్జెక్టు పరంగా ఏమి ఆశిస్తుంది, పరిశ్రమ విద్యార్థులను పర్ఫెక్ట్ వర్కర్‌గా ఉండేందుకు ఏవిధంగా కృషి చేస్తుందో ఈ సెమినార్ ద్వారా వివరించారు. భవిష్యత్తులో ఎన్నో కొత్త టెక్నాలజీస్ మన ముందుకు వస్తాయని కొత్తకొత్త టెక్నాలజీలని ఏ విధంగా కనుగొనవచ్చును, దానిని ఉపయోగించుకొని ఏవిధంగా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునో వివరించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి సెమినారులో పాల్గొని మేధాశక్తిని పెంచుకోవాలని, కృషితో పట్టుదలతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఎన్నో కొత్త టెక్నాలజీలని నేటి విద్యార్థులే కనుగొనాలని, భవిష్యత్తులో వచ్చే ఎన్నో కొత్తకొత్త టెక్నాలజీలని ఉపయోగించుకొని ముందుకు సాగాలని కళాశాలకు మంచిపేరు తీసుకు రావాలని వివరించారు. కార్య క్రమంలో కళాశాల చైర్మన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ ఎన్.నాగమల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, ఈసీఈ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ డాక్టర్ కె.వి.వి వరప్రసాద్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయటమే కూటమి పార్టీ లక్ష్యం.!



పీలేరు మేజర్‌న్యూస్ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కూటమి ప్రభుత్వం అడుగులేస్తుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పీలేరు పట్టణం పంచాయతీ కార్యాలయంలో దీపావళి కానుకగా ఎం.ఎల్.ఏ కిషోర్ కుమార్‌రెడ్డి కూటమిపార్టీ శ్రేణులు, అధికారులతో మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందజేశారు. అయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించడానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులకు సొమ్ము వారిఖాతాలో జమ అవుతుందని అన్నారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు సంబంధిత అధికారులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏపీ అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు భాగస్వామం కావాలి

### - లోకేష్ కొణిదెలతో మంత్రి నారా లోకేష్ భేటీ




మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు భాగస్వాములు కావాలని ఐటీ మంత్రి నారా లోకేష్ పిలుపు నిచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా అగ్రరాజ్యం అమెరికాలో విస్తృతంగా పర్యటిస్తూ ఆదేశ ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో మంత్రి లోకేష్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా టిడిపి ఎన్ఆర్ఐ విభాగం నాయకులు లోకేష్ కొణిదెలతో ఆయన సమావేశమయ్యారు. గత వైకాపా ప్రభుత్వ విధానాలతో ఏపీ అభివృద్ధి పూర్తిగా వెనుకబడి పోయిం దన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల పరిస్థితులను మంత్రి వివరించారు.ఈ సందర్భంగా లోకేష్ కొణిదెల మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.అమెరికాలోని వివిధ కంపెనీలను సంప్రదించి పెట్టుబడులు పెట్టేవిధంగా ప్రోత్సహిస్తామన్నారు. టిడిపిని అధికారం లోకి తీసుకురావడానికి ఎన్ఆర్ఐ విభాగం చేసిన కృషిని మంత్రికి వివరించగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారని తెలిపారు. మున్ముందు టిడిపి అభివృద్ధితో పాటు, ఏపీ నిర్మాణంలో ఎన్ఆర్ఐ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏపీ ఐటీ రంగం పరుగులు పెడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మహిళలు ఆర్థిక ఎదుగుదల ముఖ్యమంత్రి ఆశయం

## ముక్కా రూపానంద రెడ్డి

రైల్వేకోడూరు మేజర్న్యూస్ (రూరల్) రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదిగే ఆశయమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య ఆశయమని రైల్వేకోడూరు టిడిపి నాయకులు, ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలంలోని తాసిల్దార్ కార్యాలయము నందు సూపర్సిక్స్లో భాగంగా దీపం2 పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కట్టుబడి పని చేస్తున్నారని ఆయన అన్నారు. కోట్లాది మంది మహిళలు ఆర్థికంగా కుటుంబ పోషణను అవలీలగా నిర్వ హించే సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని అన్నారు. తమది మాటల ప్రభుత్వమని గత ప్రభుత్వం ఉత్తుత్తి మాటలతో కాలయాపన చేసి ప్రజలచే చీకొట్టబడిందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాలను అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో గుర్తింపబడే విధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రతి ఒక్క అధికారి పార్టీలకు అతీతంగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. మహిళలను ఉచిత బస్సు ద్వారా ప్రయాణం చేసే విధంగా మరో పథకాన్ని కూడా అమలు చేయనున్నారని ఆయన చెప్పిన ప్రతి హామీని నెరవేర్చి అంతవరకు ముఖ్యమంత్రి శపథం వేదరని అన్నారు. ఎమ్మెల్యే



అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఆడపడుచుల ఆనందమే ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఆశయాలని తాను నియోజకవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్తకు అండదండలుగా ఉంటూ అభివృద్ధిలో భాగస్వామ్ని అవుతానని ఆయన అన్నారు. అర్ధరాత్రి సైతం ఫోను చేస్తే పలికే మనస్తత్వం తనది అని మహిళలు సంతోష దీపావళిని చేసుకోవాలని వారి ఆనందమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో మెహబూబ్చాంద్, ఎంపీడీవో నాగార్జున, ఏరియా కో ఆర్డినేటర్ మల్లికార్జున్రాజు, ఏపిఎం వసుంధర దేవి, ఉమ్మడి పార్టీ నాయకులు నాగేంద్ర, పిసిఎన్ బ్రదర్స్, టి రమణ రెడ్డి, గడికోట సుబ్బరాయుడు, రవి కుమార్ రాజు, కమతం నాగరాజు, వెంకటేశ్వరరాజు, పందేటి వెంకటరామరాజు, సంయుక్త, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# బెల్టు తీసేందుకు సిద్ధం

అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్బీబెల్ట్ తీసేందుకు వారు సిద్ధం.మరి అడ్డుకునేందుకు ఎవరు సిద్ధం.గ్రామ గ్రామాన వేలం పాట ద్వారా, అడ్వాన్స్లో ద్వారా బెల్ట్ షాపులు నిర్వహణకు వ్యాపారులు సిద్ధం అవడంతో మద్యం ఏరులై పారే అవకాశం జోరుగా కనిపిస్తుంది. ఇప్పటికే అన్నమయ్య జిల్లాలో అనేక నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని ప్రతి పంచాయతీలో షాపులు దక్కించుకున్న యజమానుల నుండి బెల్ట్ షాపులు నడిపేందుకు అనేక మంది అడ్వాన్సులు చెల్లించి మరి మినీవైన్ షాపులు నడిపేందుకు ఆసక్తి చూపు తుండడంతో షాపులు దక్కించుకున్న వారి పంట పండింది. మొత్తానికి మద్యం షాపుల యజమానుల బెల్టు గెలుస్తుందో లేక అధికారుల బెల్టు గెలుస్తుందో తెలియదు కానీ నిబంధనలను తుంగలో తొక్కితే మాత్రం ప్రభుత్వానికి తీవ్ర చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉంది.

**బెల్ట్ షాపులకు భలే గిరాకి :** మండలానికి రెండు మూడు షాపులు ఇవ్వడం, మందు తాగాలంటే చాలా దూరం రావాల్సి ఉండడంతో, గ్రామాలలో ఉండే మందుబాబుల బల హీనతను సొమ్ము చేసుకునేందుకు బెల్ట్ షాపులను ఏర్పాటు చేసేందుకు చాపకింద నీరులా పనులు సాగిస్తున్నారు. అయితే వ్యాపారస్తులకు సహకరించేందుకు కొందరు అధికారులు ఎక్కడ లేని ఉదారత చూపుతూ భారీగా డబ్బులు పెట్టుకున్నారు మరివాళ్ళు భారీగా అమ్ముకోకుంటే ఏం చేయాలి అని కొందరు అధికారులు ప్రభుత్వ ప్రతిష్ట కంటే తమ ఆదాయమే పరమావధిగా పనిచేస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మరి నిబంధనలను పాటించేలా అధికారులు చర్యలు తీసుకోకపోతే మద్యం వ్యాపారులకు లాభం వస్తుందేమో కానీ ప్రభుత్వానికి మాత్రం తీవ్ర చెడ్డ పేరు వస్తుంది. కాబట్టి నిబంధనలను అనుసరించి మద్యం ఎంత వ్యాపారం చేసుకున్నా నష్టం లేదు కానీ, బెల్ట్ షాపులు ఏర్పాటు చేస్తే మాత్రం తీవ్ర ఇబ్బందులు తప్పవు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిబం ధనలను పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు కానీ గ్రౌండ్ రియాలిటీ మాత్రం బెల్ట్షాపులను ప్రోత్సహించేందుకు చాలా మంది సిద్ధమవు తున్నారు. చూడాలి మద్యం వ్యాపారంలో బెల్టు కిక్ ఇస్తుందో లేక పోలీస్బెల్టు ప్రభుత్వ గౌరవాన్ని నిలుపుతుందో వేచి చూడాలి.

# 3న జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం

### కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఈనెల 3న జిల్లా ఇన్చార్జి మంత్రి రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలో అమలు అవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమగ్ర నివేది కలు రూపొందించాలని జిల్లా అధికారులందరికీ ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శివాలయంలో ఆకాశ దీపం



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండల కేంద్రంలోని శ్రీ పర్వత వర్ధిని దేవి సమేత శ్రీ శాంతి లింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు కార్తీక శుద్ధ పాడ్యమి పురస్కరించుకొని శ్రీశివపార్వతి విద్యాసంస్థల కరస్పాండెంట్ సోము బాలాజీ బాబు దంపతులు ఆకాశ ద్వీపాన్ని వెలిగించడం జరిగినది. కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు ఈశ్వం౦రావు పండితులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

# మండలంలో వృద్ధాప్య పింఛన్ పంపిణీ

ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అవ్వ తాతల పింఛన్ శుక్రవారం ఉదయం మండల టిడిపి నాయకుల ,పంచాయితీ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపీడీవో సోమశేఖర్ పంపిణీ చేయడం జరిగింది. ఎన్డీఏ నేతలు పింఛన్ కార్యక్రమంలో పాల్గొని లబ్ధి దారులకు పింఛన్ పంపిణీ చేశారు. ఒంటిమిట్ట మండలంలో 13 పంచాయితీల్లో పంచాయతీ సిబ్బందితో కలిసి కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో మండలంలోని పంచాయితీల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఎన్ డి ఏ కూటమి ఏర్పడిన కొద్దినాలలోనే చెప్పిన విధంగా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను ఏర్పాటు చేస్తూ ప్రజాదరణ పొందిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో రాష్ట్రము ముందంజలో ఉంటుందని భవిష్యత్తులో రాష్ట్రము ఎంతో పురోగతి సాధిస్తుందని తెలియజేయడం జరి గింది. కార్య



క్రమంలో ఒంటిమిట్ట పంచాయతీ సెక్రెటరీ సుధాకర్, నర్వకాటి పల్లె పంచాయతీ సెక్రెటరీ చంద్ర, కొత్త మాధవరం, పెన్న పేరూరు పంచా యతీ సెక్రటరీలు నాగ సుబ్బారెడ్డి, భావన, సిబ్బంది మండల స్థాయి టిడిపి నాయకులు, పించన్దారులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : చిత్తూరు జిల్లా,పలమనేరు పట్టణానికి కుట్టీ స్టడీ సెంటర్ వారిచే నేడు అనగా (శనివారం) మధ్యాహ్నం 2 గంటలకు మదనపల్లె పట్టణం, గొల్లపల్లి సర్కిల్ ప్రధానశాఖ గ్రంథాలయం నందు డీఎస్సీ అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో ఎస్జీటి,ఎస్.ఏ విభాగాలలో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఉచిత శిక్షణపై రాష్ట్రస్థాయి అత్యుత్తమ ఫ్యాకల్టీచే అవగాహన కల్పించబడు నన్నారు. కుట్టిలో ప్రముఖ అధ్యాపకులైన ఆర్.కె.మాస్టార్, జి.ఎస్.రావు శిక్షణ ఇవ్వబడునన్నారు. ఈ సదస్సుకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేయబడునన్నారు. ఈ అవకాశాన్ని డీఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మరిన్ని వివంలకు 9491844963,9490795693 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# రెడ్డి గారి ముందు పెను సవాళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచనలో పడ్డారంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే టిడిపి నాయకుల కంటే ప్రతిపక్ష వైకాపా నాయకుల హవానే ఎక్కువగా కొనసాగు తుంది. అది ఎలా అంటారా? అదేందండి అన్నమయ్య జిల్లాలో కొంతమంది ఇన్చార్జిలు టిడిపి నాయకుల కంటే వైసీపీ నాయకులను అక్కున చేర్చుకుని వారికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, వారితోనే రాజకీయం నడుపుతూ ముందుకెళ్తుండడంతో అక్కడ వారే ఇక్కడ వారే అంటూ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమని ఎవరన్నా అడిగితే తెలుగుదేశం వారు ఎక్కడికి వెళ్ళరు, వైకాపా వారిని కూడా మన వైపు లాక్కుంటే కదా భవిష్యత్తులో మరో విజయం సాధించవచ్చు అని సమాధానం చెబుతున్నారు అంటే మరి రాజకీయం రంగు మారుతుందని స్పష్టంగా అర్థమవుతుంధని పలుగు రాలేదని వ్యక్తం చేస్తున్నారు. అందుకే జిల్లా ఇన్చార్జి మంత్రి వద్దె తమ గోడు వెళ్ళబోసుకునేందుకు, అన్న మయ్య జిల్లాలో కొందరు నాయకులు వ్యవహరిస్తున్న తీరును వివరించి చెప్పేందుకు కార్యకర్తలు సిద్ధమయ్యారని సమాచారం. మరి ఎలక్షన్ అయి పోయాక కార్యకర్తలకు నాయకులు ఆ అవకాశం ఇస్తారా అనేది మాత్రం అనుమానమే.

**వారు ఫస్ట్... మీరు నెక్స్ట్...**

వైకాపా నుండి టిడిపిలోకి జంప్ అయిన వారికి ఫస్ట్ ప్రయారిటీ, ఎప్పటినుంచో టిడిపిని అంటిపెట్టుకున్న వారికి రెండవ ప్రయారిటీ. ప్రస్తుతం చాలామంది ఎమ్మెల్యేలు, ఇన్చార్జులు చేస్తున్న తతంగం. గత ఐదేళ్లలో ఆర్థిక ఇబ్బందులు, కేసులు, దాడులు ఇలా అనేక రకాల ఇబ్బందులకు గురైన వారికి ప్రస్తుతం చేయూతని అందించడం మానేసి, ఆ ఐదేళ్లు ఎవరైతే టిడిపి నాయకులపై దాడి చేశారు వారికే కొందరు నాయకులు ప్రాధాన్యత కల్పిస్తున్నారని, తమను దగ్గరకు రానించి కూడా పనులు చేయకుండా నెలలు తరబడి తిప్పుకుంటున్నారని, అందుకే తాము జిల్లా ఇన్చార్జి మినిస్టర్ కి సాక్షాదారాలతో సహా ఫిర్యాదు చేయబోతున్నామని పలువురు కార్యకర్తలు తెలియజేస్తున్నారు. మరి చూడాలి ఏరు దాటాక తెప్ప తగలేస్తున్న ఇన్చార్జిలెవరో, వారిపై కార్యకర్తలు ఇచ్చే ఫిర్యాదులు ఏమిటో అవకాశం ఇస్తే గాని తెలియదు. మరి ఇన్చార్జి మినిస్టర్ పర్యటన కేవలం రివ్యూ మీటింగ్ లకే పరిమితమా లేక కార్యకర్తల అభిప్రాయాలు మనోభావాలు కూడా వింటారో వేచి చూడాలి.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు



పులివెందుల మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వాటిలో భాగంగా పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భాగంగా సమావేశమైన రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఈ సమావేశంలో రెడ్డి సామాజిక వర్గంలో అనేకమంది పేద రెడ్లు పడుతున్న ఇబ్బందుల గురించి తెలియచేయటం జరిగింది అలాగే రెడ్డి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించటం జరిగింది. గవర్నమెంట్ మార్పు తరవాత రెడ్డి కార్యకర్తలకు జరిగినటువంటి అన్యాయం ఆస్తి , పంట నష్టం గురించి తెలియచేసి ఇంక రాష్ట్రంలో రెడ్డి కుటుంబ సభ్యుల మీద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భరోసా కల్పించాలని అలాగే రెడ్డి జాతి అభివృద్ధికి చేయూత ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. రెడ్డి జాతిలో అనేకమంది యువకులు నిరుద్యోగులుగా ఉన్నారని వాళ్లకు భరోసా ఇవ్వాలని కోరడం జరిగింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి కి రెడ్డిలంతా ఎలా అండ గా ఉన్నారో జగన్మోహన్ రెడ్డి కి కూడా అలాగే చేదోడు వాదోడుగా ఉంటామని చెప్పడం జరిగింది .రెడ్లు అందరం ఏకమై కలిసికట్టుగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుంటామని చెప్పడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు అమ్మవారిశాలలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం, అధ్యక్షుడు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మైదుకూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో అమ్మవారి శాల నుండి మార్కెట్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ కూడలిలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి దొంతు సునీల్ కమిటీ సభ్యులు, మైదుకూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామమోహన్, వెంకటసుబ్బయ్య పట్టణంలోని ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల సాధనకు కృషి చేద్దాం

**- బల్లారపు రామాంజనేయులు**



వేంపల్లె మేజర్ న్యూస్ : కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేద్దామని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం ఏఐటియూసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ కార్మిక వర్గానికి అండగా, వీరి హక్కుల సాధనకు ఏఐటియూసి నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి 44 కార్మిక చట్టాలను సాధించిన చరిత్ర ఏఐటియూసి దేనన్నారు. నేటి పాలకులు ఆ కార్మిక చట్టాలను తూట్లు పొడిచి లేబర్ కోడ్ లు తీసుకొచ్చారని, ఇవి కార్మిక వర్గాలను బానిసలుగా మార్చే విధంగా ఉన్నాయన్నారు. వీటి రద్దు కోసం ఏఐటియూసి పోరాడుతున్నట్లు వెల్లడించారు. మండల అధ్యక్షుడు దస్తగిరి, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, కోశాధికారి నాగేశ్వరరావు, సిద్దయ్య, కిట్టయ్య, చలపతి, సుబ్బారావు, రవి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : నీళ్ల స్వామిగా పిలువబడే అవదూత కొండయ్య స్వామి 43వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు అవదూత కొండయ్య స్వామి భక్త బృందం తెలిపింది. ఈ కార్యక్రమాలు నీళ్ల స్వామి గ్రామం, పూసయ్య గారి ఆశ్రమం, మైదుకూరు మున్సిపాల్టి పరిధిలో 43వ జన్మదిన వేడుకల్లో భాగంగా 5వ తేదీన జరిగే వేడుకల్లో పాల్గోనే భక్తుల ందరికి నిత్య అన్నదానం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. 6వ తేదీన వృషభరాజులచే బండలాగుడు పోటీలు నిర్వహించి 5 రకాల భహుమతులు, చిన్న బండను వృషభరాజులచే బండలాగుడు పోటీలను నిర్వహించి 5 రకాల భహుమతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే 8వ తేదీన మనుషులచే గుండు ఎత్తడం, పరుగు పందెలు ఏర్పాటు చేయడంతో పాటు గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతందన్నార. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గోని స్వామి వారి ఆశీస్సులు పొందాలన్నారు.

## అయ్యప్ప స్వామి దీక్షపరులకు వస్త్రాలు పంపిణీ



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అన్నదాన సత్రమునందు శుక్రవారం నాడు బద్వేల్ పట్టణం వాసులు కీర్తిశేషులు ధరిమిశెట్టి వెంకటయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు డిఎస్ఆర్ వెజిటేబుల్స్ యజమాని దరిమిశెట్టి అశోక్ రాయల్ మానవ దాతృత్వంతో బ్రహ్మంగారిమఠం మండల వ్యాప్తంగా అయ్యప్ప స్వామి దీక్షను ధరించు సుమారు 100మంది భక్తులకు ఉచితముగా దీక్షకు సంబంధించినటువంటి వస్త్రములను,పూజా సామాగ్రిని తోట్లపల్లి అచలానంద ఆశ్రమ మఠాధిపతులు శ్రీ విరజానంద స్వామి వారి చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన విరజానంద స్వామి వారు మాట్లాడుతూ సమాజ హితం కోరి మానవ దాతృత్వంతో ఇలాంటి దానధర్మాలు చేస్తున్న అశోక్ గొప్ప మనసుకు భగవంతుడు ఎల్లవేళలా మంచిని చేకూర్చాలని,మానవ సమాజానికి మంచి చేస్తున్న వీరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, దీక్ష తీసుకోబోతున్న భక్తులు నియమ నిబంధనకు అణువుగా నిత్యం అయ్యప్ప స్వామి వారిని స్మరించుకుంటూ భక్తి భావనతో మెలగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు డొల్లు రమణయ్య,ఆకుల శివకుమార్,కొక్కు రవి రాయల్,దరిమిశెట్టి వీరాంజనేయులు,రమణయ్య, బలిజ సత్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు



చెన్నూరు, మేజర్‌న్యూస్: టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలో ముమ్మరంగా సాగుతోంది. కమలాపురం శాసనసభ సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని కొండపేట, సరస్వతి నగర్ లో స్థానిక టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఆయా గ్రామంలోని పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు ఐ టిడిపి టీం సభ్యులు సభ్యత్వాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. టీడీపీమండల కన్వీనర్ కల్లూరు భాస్కర్ రెడ్డి,టీడీపీ నాయకులు మోహన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి,అతికారి విశ్వం,వంశీ,ఐటీడీపీ టీం సభ్యులు బిట్టి ఆది,బాబా ఫక్రుద్దీన్,మణికంఠ,తిలక్,ఎం.కే కాంత్,రాఘవ రెడ్డి,చెన్నయ్య, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్షన్లో ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా మహిళలకి మూడు సిలిండర్లు పంపిణీ

### టీడీపీ సమన్వయకర్త సతీష్ కుమార్ రెడ్డి



గోపవరం, మేజర్‌న్యూస్: గోపవరం మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఉచిత దీపం పథకం సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా టిడిపి బద్వేల్ నియోజకవర్గ సనమయ్యకర్త రితీష్ రెడ్డి , అలాగే రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ చంద్రమోహన్, రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మనం ఎలక్షన్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు మూడు సిలిండర్లు ఉచితం అని చెప్పడం జరిగింది. ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందేందుకు కావలసిన ఇది విధానాలను కావలసిన పత్రాలను చెప్పడం జరిగింది. అలాగే 3000 నుంచి 4000 పెంచడం జరిగింది. రాష్ట్రం కష్ట నష్టాల్లో ఉన్న ఆనాడు భవిష్యత్తు గ్యారంటీ మీ అందరి భవిష్యత్తు బాగుండాలని అని మీకు సూపర్ సిక్స్ అమలు చేయడం జరిగింది పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు గ్రామ సభలు పెట్టి గ్రామాల్లో అధికారులు దృష్టికి మీ సమస్యలను తీసుకెళ్లి అక్కడ పరిష్కరించడం జరుగుతుందని వారన్నారు మన నియోజకవర్గానికి 14 కోట్లు ఇస్తే గోపవరం మండలానికి కోటి 80 లక్షలు సాంక్షన్ చేయడం జరిగిందని, ఈరోజు తాలుకాలో చూస్తే 60 వేల మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు అందుకే ఈరోజు ముఖ్యమంత్రి గారిని కచ్చితంగా మనం జ్ఞాపకం చేసుకోవాలి, కడప జిల్లాలో బద్వేల్ నియోజకవర్గంలో వెనకబడిన ప్రాంతం మనదని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే బొజ్జరోసన్న మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి రమణారెడ్డి రామ్మోహన్ రెడ్డి వెంగల్ రెడ్డి గోపవరం మండల ఎమ్మార్వో త్రిభూషణ్, ఎంపీడీవో, ఎంపీపీ, సర్పంచ్ శ్రీనివాసులు, గోపవరం పంచాయతీ సెక్రటరీ , విజయ్ కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం

### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో మరో పథకం చేరిందని సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నర్సింహారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న భారత్ గ్యాస్ కార్యాలయం వద్ద దీపం-2 పథకానీ ఆర్డీవో జాన్ఎర్విన్‌తో కలిసితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి మరో పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. దీపం గ్యాస్ కనెక్షన్ కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చేందుకు పథకాన్ని ప్రారంభించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారము అన్ని పథకాలను అమలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. కొంతమందికి అనుమానం ఉండొచ్చునని ఉచిత గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి మళ్ళీ డబ్బులు కట్టమని చెబుతున్నారని డబ్బులు ఎందుకు కట్టాలని అనుకోవచ్చు అన్నారు అయితే కేంద్ర ప్రభుత్వం అనుసంధానంగా ఉన్న సందర్భంగా లబ్ధిదారులు పూర్తి అమౌంట్ చెల్లిస్తే కేంద్రం సబ్సిడీ ఇస్తుంది అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా మీరు డబ్బులు చెల్లించిన 48 గంటల్లోనే మీ ఖాతాలోకి మిగిలిన పూర్తి అమౌంట్ వస్తుందని ఆయన తెలిపారు. పెన్షన్ పెంచి పంపిణీ చేస్తున్నారని ల్యాండ్ ఆక్ట్ చట్టాన్ని రద్దు చేశారని ఇప్పుడు దీపం పథకం అమలు చేస్తున్నారని తెలిపారు రాబోవు కాలంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 18 సంవత్సరం నుంచి 58 సంవత్సరాల లోపు మహిళలకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తారని త్వరలో నిరుద్యోగ భృతి కూడా అందిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివరాం రెడ్డి, ఎంపీడీవో జ్యోతి నగర పంచాయతీ కమిషనర్ జగన్నాథం నగర పంచాయతీ చైర్పర్సన్ మార్పురి మేరి టిడిపి నాయకులు ఖాదర్ బాషా వాసుదేవ రెడ్డి రాఘవరెడ్డి కంకర్ సుబ్బారెడ్డి దివాకర్ రెడ్డి జంపాల నరసింహారెడ్డి దాది రామయ్య ప్రసాద్ రెడ్డి రాఘవరెడ్డి వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పార్టీ నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు

## వైసీపీకి మద్దతు ఇచ్చారని...ఆస్తులు ధ్వంసం చేస్తారా..

(మొదటి పేజీ తరువాయి)

జామ, నిమ్మ, మామిడి చెట్లను పెంచుకుంటున్నారు. ఈ గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచ్‌గా గెలుపొందడంతో ఆ పార్టీకి కొంత పట్టు కలిగి ఉందన్నారు, వైసీపీకి మద్దతుగా ఉన్న వెంకటసుబ్బయ్య కుటుంబం పై అసూయతో నే ఇంతటి దుర్మార్గంగా దాడులకు పాల్పడరున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన రమణారెడ్డి భార్య సర్పంచ్‌గా ఉన్న ఈ గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది, అగ్రవర్ణాల ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారని అదేవిధంగా గ్రామంలోని బీసీలు, దళితులు భయంతో జీవించాల్సిన పరిస్థితి ఉందని వారు ఆరోపిస్తున్నారు. వైసీపీకి పార్టీకి చెందిన కార్యకర్తలపై దాడులు చేసిన సహించే ప్రసక్తిలేదని వారు ఆన్నారు. ఎవరూ లేని సమయంలో దాదాపుగా 40 మంది పైగా వ్యక్తులు నాలుగు ట్రాక్టర్లు, ఒక జెసిబి, డోజర్‌తో పంట పొలాన్ని ధ్వంసం చేస్తుండగా అడ్డుకున్న వెంకటసుబ్బయ్యను దుర్భాషలాడుతూ విచక్షణారహితంగా దాడిచేశారన్నారు. ఈ దాడిలో వెంకటసుబ్బయ్య గాయపడ్డారని అన్నారు. ఈ భూమి మీద ఎటువంటి వివాదం లేదని స్థానిక ఎస్సై, తహసిల్దార్ కూడా ధృవీకరించారాని వైసిపి పార్టీ కార్యకర్త అనే నేపంతో రాజకీయ కక్షతోనే దాడి చేశారని వైసీపీ కార్యకర్తలు పలువురు ఆరోపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునేలోపే మొత్తం చెట్లను షెడ్ ను చెట్లను దాదాపు ఎనిమిది లక్షలు రూపాయల ఆస్తి నష్టం కలిగించారని .పోలీసులు సకాలంలో రాకుండా ఉండింటే మమ్మల్ని చంపేందుకు కూడా వెనకాడే వారు కాదని ఎమ్మెల్యే డాక్టరు సుధా .ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ముందు వెంకటసుబ్బయ్య తన బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార పార్టీకి చెందిన నాయకులు వైసీపీ నాయకుల పై దాడులు చేసే సంస్కృతిని మానుకోవాలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని వారు హెచ్చరించారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోని అదేవిధంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.

## కడప నుండి గిద్దలూరుకు రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాలి

### అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు



పోరుమామిళ్ళ, మేజర్‌న్యూస్ : కడప నుండి గిద్దలూరుకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ కడప నుండి గిద్దలూరు కు రైల్వే లైను ఏర్పాటు చేస్తే అటు విజయ వాడకు ఇటు చెన్నైకి హైదరాబాద్ నగరానికి పోవుటకు ప్రజలకు చాలా సౌకర్యంగా ఉంటుంది అన్నారు. కడప నుండి గిద్దలూరు కు కేవలం 120 కిలోమీటర్లు మాత్రమే ఉంది కావున ప్రభుత్వం ఆలోచన చేసి మూడు రాష్ట్రాలకు ప్రజలు పోవుటకు చాలా అవసరం ఉంది అన్నారు. గతంలో ఒకసారి సర్వే కూడా జరిగిందని ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టి మూడు రాష్ట్రాలకు ఎంతగానో ఉపయోగపరంగా ఉంటుందని మరియు రవాణా సౌకర్యం కూడా ఆదాయం పెరుగుటకు వీలు కలుగుతుంది అన్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవటకు మా వంతు ప్రయత్నం చేస్తామన్నారు. కడప జిల్లా ఎంపీ రైల్వే సెంట్రల్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్, రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన జడ్పీ సీఈఓ



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని శుక్రవారం జడ్పీ సీఈఓ, ఓబులమ్మ పార్నపల్లి డ్యామ్‌ను పరిశీలించి అలాగే ఎస్ డబ్ల్యూ సెంటర్‌ను తనిఖీ చేశామన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీ సీఈఓ, సి.ఓబులమ్మ ఎంపీడీవో కార్యాలయంలో సందర్శించారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏవో లోకేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్, విజయశ్రీ, ఆమెకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతికి చంద్రబాబు కృషి అభినందనీయం

### దీపం 2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ : మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా బిటెక్ రవి







పులివెందుల, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతికి చంద్రబాబు ఎనలేని కృషి చేయడం జరుగుతుందని వాటిలో భాగంగా చంద్ర బాబు నాయుడు ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలలో భాగంగా దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లన పథకం దీపం టు ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో లాంఛనంగా పేద ప్రజలకు అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల నారాయణ స్కూల్ వద్ద శ్రీ సాయి హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ ప్రాంగణంలో మున్సిపల్ రెవెన్యూ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమానికి పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా శ్రీ సాయి గ్యాస్ ఏజెన్సీ బీటెక్ రవి, ఆర్డీవో, ఎంఆర్‌ఓలను ఆహ్వానించి పూలబొకే అందించి దుశ్యాలువతో సత్కరించారు. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు నాయుడు ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వాటిలో భాగంగా పులివెందల మున్సిపాలిటీ పరిధిలో ఉచిత సిలిండర్‌లను పంపిణీ చేసే కార్యక్రమం శ్రీకారం చుట్టడం జరుగుతుందని, ఈ ఉచిత సిలిండర్‌కు తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని, ఏమైనా అత్యవసర సమయాలకు టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పలు ఏరియాలలో సీసీ రోడ్లు డ్రైనేజ్ సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, గత ప్రభుత్వంలో పాడానిధులలో అభివృద్ధి పనులు ఏవి పూర్తి చేయలేదని వాటికి సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్లను పిలిపించి మాట్లాడి వాటికి సంబంధించి ఎంత ఖర్చు అవుతుందని తెలుసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి అతి తొందరలోనే పులివెందుల అభివృద్ధికి తోడ్పడుతానని హామీ ఇవ్వడం జరిగింది అనంతరం పట్టణ ప్రజలకు ఉచిత సిలిండర్ల పంపిణీ పై అవగాహన కల్పించే విధంగా గ్యాస్ సిలిండర్ల వాహనాన్ని పచ్చ జెండా ఊపి పలు ఏరియాలలో ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అన్నపూర్ణ ప్రత్యూష, ఎమ్మార్వో నజీర్ భాష మున్సిపల్ కమిషనర్ రాముడు, మాజీ పులివెందుల పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర టిఎన్టియుసి అధికార ప్రతినిధి నల్ల గారి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల మధు, కాశీం వలి, సంజీవ్, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు, మెప్మా సిబ్బంది డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న గ్రామ సచివాలయల సిబ్బందికి శిక్షణ

ముద్దనూరు మేజర్‌న్యూస్: ఈనెల 4న ముద్దనూరు మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి తెలిపారు. స్కిల్ సెన్సస్ సర్వే పైన ఈ శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ముద్దనూరు మండల వ్యాప్తంగా ఉన్న, అన్ని గ్రామ సచివాలయాల సిబ్బంది కచ్చితంగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు.

## ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ అవతరణ దినోత్సవ వేడుకలు

### ప్రిన్సిపల్ డాక్టర్ జి వినోద్ కుమార్



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురంలోని సిఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రి న్సిపాల్ డాక్టర్ జి.వినోద్ కుమార్ మాట్లాడుతూ దేశంలో తొలి భాషా ప్రయు క్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని తెలియజేశారు. ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డి.వినయ్ కుమార్ మాట్లాడుతూ నేడు ఆంధ్రులుగా ఉన్నాము అంటే దానికి ప్రధాన కారణం పొట్టి శ్రీరాములు యొక్క త్యాగఫలమే అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.లక్ష్మయ్య మాట్లాడుతూ 1953వ సంవత్సరం అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రంగా అవతరించిందని ఆయన తెలిపారు. ఆ తర్వాత హైదరాబాదు రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌గా మారిందని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఇందులో ఇతర శాఖల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ, పటేల్ జీవితాలు ఆదర్శం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: ఉక్కు మహిళ ఇందిరమ్మ, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ జీవితాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక తులసిరెడ్డి నివాస గృహంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి వీరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాంగ్రెస్ పార్టీ పటిష్టత, విస్తరణకు కృషి చేశారని, 16 ఏళ్ల పాటు దేశ ప్రధానిగా సేవ చేశారన్నారు. బ్యాంకుల జాతీయకరణ, రాజ భరణాలు రద్దు, 20 సూత్రాల కార్యక్రమం అమలు, గరీబి హటావో, ఎస్సీ-ఎస్టీ సబ్ ప్లాన్, డ్వాక్రా సంఘాలు, హరితవిప్లవం, బంగ్లాదేశ్ విముక్తి ఇందిరమ్మ పాలనకు గీటురాళ్లు అన్నారు. బంగ్లాదేశ్ విముక్తి సందర్భంగా ఇందిరమ్మను అపర దుర్గామాతగా బిజెపి అగ్రనేత వాజ్ పాయ్ అభివర్ణించినట్లు తెలిపారు. దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వం కోసం ఆత్మబలిదానం చేసిన అమరజీవి, దేశభక్తురాలని శ్లాఘించారు. అలాగే సర్దార్ పటేల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పార్టీ పటిష్టత, విస్తరణ కోసం ఎనలేని కృషి చేశారన్నారు. స్వదేశీ సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసి విశాల భారతవనినీ ఏర్పాటు చేయడం పటేల్ కార్యదక్షతకు గీటురాయి అని కొనియాడారు. దృవకుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రాజా, వెంకటేష్, బద్రీ, బి.సుబ్బరాయుడు, సుబ్బరాయుడు, రాజు, రవి, వినయ్ పాల్గొన్నారు.

# ఆర్.కె.జ్యువలరీస్ షాప్‌లో లక్ష్మీపూజ

మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆర్.ఆర్.స్ట్రీట్ నందు ఆర్.ఆర్ బంగారు దుకాణంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం యజమానులైన పచ్చిపాల తులసి,పచ్చిపాల రామకృష్ణ ఆచారి ఆధ్వర్యంలో లక్ష్మీపూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యేకి పచ్చిపాల రామకృష్ణ ఆచారి దంపతులు పుష్పగుచ్ఛం,శాలువాతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్.కె.జ్యువలరీస్ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా రామకృష్ణ ఆచార్య దంపతులు బంగారం వ్యాపారంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ వారి మన్ననలు అందుకుంటున్నారని కొనియాడారు. 20వ వార్డు కౌన్సిలరుగా ప్రజలకు సుపరిచితులన్నారు.శ్రీలక్ష్మీ కృపాకటాక్షంతో తులసి రామకృష్ణ ఆచారి కుటుంబం ఆనందంగా జీవించాలని, వారి వ్యాపారం గొప్పగా జరగాలని ఆకాంక్షించారు. అనంతరం రామకృష్ణ ఆచారి దంపతులు మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు లక్ష్మీపూజకు విచ్చేసిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.



కార్యక్రమంలో నాయకులు ఎస్.ఏ.మస్తాన్,జంగాల వెంకటరమణ,రైస్ మిల్ శశి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఉత్సవం పోటీలలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎం.బి.ఏ చివరి సంవత్సరము చదువుతున్న విద్యార్థులు సాయిరాజేశ్వరి ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ప్రొద్దుటూరులో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి ఉత్సవం పోటీలలో ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ పేర్కొన్నారు. ఎం.రాఘవేంద్ర, ఎస్.పవన్‌కుమార్ పి.గోవింద, లిఖితలు బిజినెస్ క్విజ్ పోటీలలో మొదటి బహుమతి పొందినట్లు ఆయన అన్నారు.ఇదే పోటీలలో సి.ఎం.ప్రమోధిని యువమేనేజర్ పోటీలలో మొదటి బహుమతి పొందినట్లు ఆయన అన్నారు. జాతీయస్థాయి పోటీలో ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్, డీన్ డాక్టర్ శ్రీమంతబసు, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభా గాధిపతి డాక్టర్ గీతాదేవి అభినందనలు తెలియజేశారు.

## కౌశల్ ప్రతిభానువేషణ పరీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించిన డిఈఓ



రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ విజ్ఞాన మండలి ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న కౌశల్ 2024 క్విజ్ పోస్టర్ పోటీలకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8,9,10 తరగతుల విద్యార్థులు వెబ్సైట్‌లో ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని అన్నమయ్య జిల్లా డీఈవో సుబ్రహ్మణ్యం కోరారు. అనంతరం కౌశల్ 2024 పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కౌశల్ కోఆర్డినేటర్ మధుమతి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, విషయ విశ్లేషణ, భారతీయ విజ్ఞాన శాస్త్రం పట్ల నిబద్ధత పెంచే దిశగా ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో కౌశల్ రాష్ట్ర అకడ మిక్ టీంమెంబర్ ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సం ఘం జిల్లా అధ్యక్షులు నరసింహులు, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఓబుల్ రెడ్డి, జిల్లా కౌశల్ జాయింట్ కోఆర్డినేటర్ కవిత, హెడ్మాస్టర్లు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, బలరాం పాల్గొన్నారు.

## మద్యం షాపులను ఎత్తివేయాలనీ ధర్నా




రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేటలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మద్యం షాపులను ఎత్తివేయాలని కోరుతూ సి.ఐ.టి.యు నాయకులు పాత బస్టాండ్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. సి.ఐ.టి.యు నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జాతీయ రహదారికి 500 మీటర్లు, గుడికి, మసీదుకు 300 మీటర్ల దూరంలో మద్యం షాపులు ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉండగా నిబంధనలు విరుద్ధంగా షాపులు ఏర్పాటు చేశారన్నారు. ఆటో స్టాండ్ ఎత్తివేయాలని ఆటో కార్మికులను బెదిరించడం ఏంటని ప్రశ్నించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

రామాపురం మేజర్ న్యూస్: రామాపురం మండల పరిషత్ సభ భవన్ నందు నేడు శనివారం ఉదయం 10 గంటలకు మండల అధ్యక్షులు విజయలక్ష్మి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జాషువా తెలిపారు ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరవుతారని ఆయన అన్నారు. మండ లం లోని మండల శాఖ అధికారులు. జడ్పిటిసి సభ్యులు ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

## జాబ్ మేళా విజయవంతం




రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ , సీడ్ ఆప్ డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల లో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతం అయిందని ప్రిన్సిపాల్ శివశంకర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో కంపెనీలు అయిన ముత్తూట్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంక్, యంగ్ ఇండియా, టీవీఎస్ ఇండియోన్ లిమిటెడ్ పాల్గొన్నాయని తెలిపారు. కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలో 98 మంది హాజరు కాగా 26మంది సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన అభ్యర్థుల కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ నాగార్జున, డిస్టిక్ ఎంప్లాయి మెంట్ ఆఫీసర్ దోనప్ప, స్కిల్ డెవలప్‌మెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకటేష్, ఏపీ ఎస్‌డిసి ఆఫీసర్ శ్రీనివాస్, సీడప్ స్టాఫ్ పెంచలయ్య పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ పంపిణీ చేసిన కూటమి ప్రభుత్వం



సుండుపల్లిమేజర్ న్యూస్ తెలుగుదేశం ఎన్డీఏ కూటమి ప్రభు త్వం ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ను పంపిణీ చేస్తామని దీపావళి కాంతుల్లో ఉచిత గ్యాస్ పంపిణీ చేశారు కార్యా లయంలో స్థానిక అన్నపూర్ణ ఇండియన్ గ్యాస్ కార్యాలయం వద్ద మహిళలకు ఉచితసిలిండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు రామా శ్రీనివాసులు తెలుగుదేశం నాయకులు చెన్నం శెట్టి వెంకట రమణ మైనార్టీ నాయకుడు మేకలమహబూబ్ బాషా దామోదర్ నాయుడు జయరాం రాజా నాయుడు ఇండియన్ గ్యాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని కుమ్మర పల్లి పంచాయతీలో రాష్ట్ర రవాణా యువ జన క్రీడల మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట పార్లమెంటరీ నియోజక వర్గం తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ప్రదీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజులుగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం సూరక వాండ్ల పల్లెలో ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన కార్యకర్తలు కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీనే అన్నారు. అలాంటి కార్యకర్తల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యువ నాయకుడు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగింది అన్నారు 57వ బూతు లెవెల్ గ్రామాలైన కుమ్మర పల్లి సురకవాళ్లపల్లి దూదేకులపల్లిలో 200 పైగా సభ్యత్వ నమోదు జరిగినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఐటీడీపీ ఛాంపియన్స్ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీకి సర్వర్ సమస్య



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలంలో శుక్రవారం టెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి సర్వర్ సమస్య ఏర్పడి కొంత ఇబ్బంది ఏర్పడింది. మండలంలో ఉదయం 10 గంటలకే 60 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి కాగా సర్వర్ సమస్యతో అధికారులు గంటలు గంటలు వేచి చూడాల్సి వచ్చిం ది. పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు పలుచోట్ల పాల్గొన్నారు. ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి మండలంలోని పలు పంచాయతీలలో ముమ్మ రంగా పర్యటించి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించి సర్వర్ సమస్యపై ఆరా తీశారు. శుక్రవారం పెన్షన్ల పంపిణీ పూర్తి కాకపోతే శనివారం 100 శాతం పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పూర్తి చేయడానికి కృషి చేస్తామని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, సిద్ధమ్మ, బేరి శ్రీనివాసులు, సోమశేఖర్, ముద్దలదొడ్డి శంకర్ రెడ్డి, పురుషోత్తం, సామి రెడ్డి, జగదీష్, భాస్కర్, ధన శేఖర్, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వంగిమళ్ల గ్రామ పంచాయితీలో అవినీతిపై విచారణ చేపట్టాలి

వీరబల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వంగిమళ్ల గ్రామ పంచాయితీకి సంబంధించిన నిధులలో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలని టీడీపీ నాయకులు ప్రతాప్ రెడ్డి, మల్లిఖార్జున శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ హయంలో గ్రామ పరిధిలో అభివృద్ధి పేరుతో పనులను చేయకుండానే పనులు చేసినట్లు అధికారుల సహకారంతో బిల్లులు చేసుకొని స్వాహా చేశారని వారు ఆరోపించారు. జలజీవన్, మట్టి రోడ్లు, పారిశుధ్య పనులు, కార్యాలయ నిర్వహణ ఖర్చులు లాంటి రకరకాల పనులు పేర్లతో బిల్లులు చేసుకొని ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసి స్వాహా చేశారని వారు ఆరోపించారు. అధికారులు స్పందించి అక్రమాలు జరిగిన పనుల పట్ల సమగ్ర విచారణ చేపడితే నిజానిజాలు బయట పడతాయని అన్నారు. అక్రమాలను నుంచి బయట పడేందుకు తగిన జాగ్రత్తలు కూడా వారు తీసుకుంటున్నట్లు తెలిసిందన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

### రూ. 12,900లు స్వాధీనం

సుండుపల్లి మేజర్‌న్యూస్ మండల పరిధిలోని చెరుకువాళ్ళపల్లి సమీపంలోనీ మామిడి తోటలో పేకాట స్థావరంపై దాడి చేయడం తోపాటు 12 900 నగదు పాటు మూడుసెల్ ఫోన్‌లను ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ముగ్గురుని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు మరికొందరు పారిపోయారని వారి వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# దీపావళి కానుకగా.. మహిళల సేవలో దీపం -2

## జిల్లాలో 3.74 లక్షల మందికి దీపం 2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ



### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : దీపావళి కానుకగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపం-2 పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లను ఉచితంగా అందజేయడం పేద మహిళల జీవితాలలో నిజమైన వెలుగులు నింపుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం రాయచోటి బంగ్లా సమీపంలోని జూనియర్ కళాశాల మైదానంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో దీపం 2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా దీపం2 పథకాన్ని ప్రారంభించడం సంతోషించదగిన విషయమన్నారు. దీపం 2 పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. జిల్లాలో 3,74,252 మందికి ఏడాదికి రూ.32 కోట్ల మేర ఉచిత గ్యాస్ సిలిండర్ లబ్ధి చేకూరుతుందన్నారు. నాలుగు మాసాలకు ఒకటి చొప్పున సంవత్సరానికి మూడు సిలిండర్లు పేద మహిళలకు ఉచితంగా అందుతాయన్నారు. దీనిపై అందరూ అవగాహన కలిగించుకోవాలన్నారు. ఎక్కడ దరఖాస్తు చేయవలసిన పనిలేదని, ఆధార్ కార్డు ఇవ్వాల్సిన అవసరం లేదని ఇప్పటికే గ్యాస్ కనెక్షన్ కు మీ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ లింక్ అయి ఉంటుంది కాబట్టి ఆటోమేటిక్ గా ప్రభుత్వం ద్వారా అర్హులైన వారందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ లబ్ధి చేకూరుతుందన్నారు. మీరు గ్యాస్ బుక్ చేసుకుని డెలివరీ సమయంలో సిలిండర్ ధరను చెల్లిస్తే ఆ సొమ్మును 48 గంటల్లోగా తిరిగి వారి బ్యాంకు ఖాతాకు ప్రభుత్వం జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. సంవత్సరానికి మూడు సిలిండర్లకు పెట్టే ఖర్చు ప్రభుత్వం తిరిగి చెల్లించడం వల్ల ప్రతి పేద ఇంటికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం చక్కటి ఆలోచనతో సూపర్ సిక్స్ లో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకాన్ని అర్హులైన వారందరూ చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే గ్రామ వార్డు సచివాలయంలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహిళామూర్తులకు ఇదొక మహోత్సవం. ఈ పథకాన్ని అర్హులైన మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్డిఓ ఏ శ్రీనివాస్, ఐఓసీ సేల్స్ అధికారి జి ప్రవీణ్ కుమార్, డీఎస్ఓ రఘురాం, టిడిపి నాయకులు రాహుల్ రెడ్డి, అధికా రులు, మహిళా లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదాతల కుటుంబం సభ్యుల దాతృత్వం వెల కట్టలేనిది

## మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్

## మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ వైయస్ ప్రమీలమ్మకి జ్ఞాపిక అందజేసిన వైయస్ జగన్



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల మునిసిపల్ మాజీ వైస్‌చైర్‌పర్సన్ వైయస్ ప్రమీలమ్మకి ఆమె తల్లి, నేత్రదాత చవ్వా వేదామని జ్ఞాపిక అందజేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్. ఈ మధ్య కాలంలో చవ్వా వేదామని మరణించడం తో ఆమె కుమార్తె మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ వైయస్ ప్రమీలమ్మ, అల్లుడు మునిసిపల్ ఇన్‌ఛార్జ్ వైయస్ మనోహర్‌రెడ్డిలు నేత్రదానానికి అంగీకరించి స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో వేదామని కళ్ళు దానం చేయడం అభినందనీయం అని ఈ ప్రపంచాన్ని చూడలేక అవస్థలుపడుతున్న అంధులకు చూపు రావాలి అంటే మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా మాత్రమే సాధ్యం అని అలాంటి బృహత్కార్యానికి సహకరిస్తున్న ప్రతి నేత్రదాత కుటుంబ సభ్యుల దాతృత్వం వెల కట్టలేనిది అని వైయస్ ప్రమీలమ్మకి వైయస్ జగన్, కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మునిసిపల్ ఇన్ ఛార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారి చేతులమీదుగా జ్ఞాపిక అందజేసి కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఇలాంటి పుణ్య కార్యాన్ని నిర్వహిస్తున్న నేత్ర సేకరణ కేంద్రం, టెక్నీషియన్ హరీష్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకురాలు అనిత, రోడ్లు భవనాల శాఖ డి.ఈ.ఈ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లోళ్ల బియ్యం...పక్కదారి...!?

(మొదటి పేజీ తరువాయి)

వార్డెన్ పట్టపగలే బియ్యం ఆటోలో గేట్లుతీసి పంపుతున్న వైనం చోటుచేసుకుంది. కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణానికి కొంత దూరంలో దారిద్ర్య రేఖకు దిగువ నుండే పేద కుటుంబాలకు చెందిన బాలికలను మంచి పౌష్టికాహారం పెట్టి మంచి చదువులు చెప్పించేందుకు ప్రభుత్వం ఎస్సి బాలికల వసతి గృహాన్నీ ఏర్పాటు చేసి వార్డెన్‌గా ప్రమీల రెడ్డిని నియమించారు. ఆమె వార్డెన్‌గా వచ్చినప్పటి నుండి వసతి గృహంలో విద్యార్థులు ఉండటం లేదని సమాచారం. కారణం ఉదయం టిపెన్, మధ్యాహ్నం, సాయంత్రం భోజనాలు సరిగా పెట్టక పోవడమేనని తెలుస్తోంది. ఇదేక్రమంలో సిబ్బంది కూడా పెత్తనం చేలాయించడంతో, సిబ్బంది మాత్రం మూడు పూటలా తింటూ, ఇంటికి కూడా సరఫరా చేస్తూ పిల్లల పొట్టకొడుతున్నారన్న ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఇక్కడ హాస్టల్లో పిల్లలు వ్రేళ్ళ మీద నిలబెట్టి చెప్పగలిగేసంఖ్యలోఉన్నారు. ఇక్కడ పిల్లలు లేరంటే హాస్టల్ ఎత్తేస్తారని ఇతర ప్రభుత్వపాఠశాలలో చదివే పిల్లలతో ఇక్కడే ఉండి చదువుతున్నారని బయోమెట్రిక్ వేయించికొని పిల్లలకు మంచి పౌష్టికాహారం ఇస్తు న్నట్లు రికార్డులలో నల్లని అక్షరాలతో రాసి వచ్చిన బియ్యాన్ని, నిధులను మళ్ళీ బియ్యం వచ్చే లోపల యథేచ్ఛగా బహిరంగంగా ఆటోల లో బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తూ బ్యాగులు నింపుకుంటు న్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అక్కడ విద్యను అభ్యసిస్తున్నట్లు రికార్డులలో నమోదైన పిల్లలంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబా లకు చెందిన వారే.కానీ వారికి కనీసం మధ్యాహ్నం భోజనం పెట్టిన దాఖలాలు లేవని బహిరం గంగా విమర్శలు వినిపిస్తున్నాయి. వారికి భోజనంపెడుతున్నారో లేదో తెలియదు గాని ఇక్కడ ఉండే సిబ్బంది మాత్రం మూడుపూటల భోజనం చేస్తున్నారనేది అక్షరసత్యం. ఇక్కడ పేరుకు ఎస్సి బాలికలవసతి గృహం అక్కడబాలికలు వ్రేళ్ళమీద లెక్కించే సంఖ్యలో ఉంటున్నారు. కానీ ఇక్కడ పిల్లలను పెంచి వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పించి, మంచి భోజనం అందించి ప్రయోజకులను చేయాల్సిన వార్డెన్, పిల్లలుఉంటేనేమి, పోతేనేమి ,రాకుంటే నేమి నాకు జీతంవస్తే చాలు, వారురాకుంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల తో బయోమెట్రిక్ వేయించి సరుకు లు బయటకు పంపుతామన్న రీతిలో ఉందని అదిశగానేబియ్యం బయటకు పంపుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. హాస్టల్ వార్డెన్‌ను సాగనంపి, బాలికల భవిష్యత్ ను కాపాడాలని, తక్షణమే జిల్లా కలెక్టర్ స్వయంగా తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# అక్రమాలకు అలవాటు పడ్డ అధికారి

**నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు**
**డ్రైవర్లను ఇబ్బంది పెడుతున్న బ్రేక్ ఇన్స్పెక్టర్**
**పైసలిస్తే పర్మీషన్ ...లేకుంటే అనుమతులు లేవని బుకాయింపు**
**ఇదీ కడప ఆర్టీవో కార్యాలయం పని తీరు**



చింతకొమ్మాదిన్నె, మేజర్‌న్యూస్: స్థానిక ఊటుకూరు ఆర్టిఓ ఆఫీసులో బ్రేక్ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న అధికారి పై గతంలోనూ ఇప్పుడు కూ డా నాలుగు రోజుల నుంచి ప్రసార మాధ్యమాలలో వస్తున్న అతని అవినీతిపై ఉన్నతాధికారులు కూడా చర్యలు తీసుకోవాలంటే భయపడుతున్నారంటే అతని పలుకుబడి ఏ రేంజ్‌లో ఉందో అర్థమవుతుంది, వివరాల్లోకెళ్తే, ఆర్టీవో ఆఫీస్‌లో బ్రేక్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న అత్యంత అవినీతిపరుడైన ఆ అధికారిపై క్షేత్రస్థా యిలో పరిశీలిస్తే సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి,ఇతను ప్రతిరోజు వాహనదారుల రక్తం త్రాగుతాడు, (ఒకరకంగా చెప్పాలంటే పురాణాల్లో చది వినట్టు ఇతను నరమాంసభక్షకుడు) మోటార్ సైకిల్,ఆటోలు, ఎల్ ఎల్ ఆర్, ఎఫ్సీలకు లైసెన్సు లేదా రెన్యువల్ కు స్వతహా సొంతంగా వెళ్తే వాళ్లని ముప్పు తిప్పులు పెట్టి, మూడు చెరువుల నీళ్లు త్రాగించి, ఏదో ఒక కొర్రి వేసి త్రిప్పి పంపిస్తుంటాడు, అదే బ్రోకర్ల ద్వారా వచ్చే వారినే పాస్ చేసి పంపిస్తాడు,బ్రోకర్ల ద్వా రా వచ్చే వాళ్లకు బ్రోకర్లు ఈ అధికారి కలిసి ఒక బార్ కోడ్ ఏర్పాటు చేసు కుంటారు,ఇలా ఇతను ఇక్కడ దందా కొనసాగిస్తున్నారు,ఇక వెహికల్ చెకింగ్ కి ఉదయం ఐదున్నర,ఆరు గంటలకే రోడ్డుపైన వాలిపోతారు,మళ్లీ సాయంత్రం ఆరేడు గంటల నుండి అర్ధరాత్రి ఒంటిగంట వరకు చెకిం గ్ చేసి కొన్ని వాహ నాలకు నామమాత్రం గా చెకింగ్ చేసి స్వల్ప జరిమాన విధించి, మిగతాదంతా ఇతగాడు నొక్కేసి దర్జాగా ఇంటికి తీసుకెళ్తాడు, ఇతని పైన ఎన్ని ఆరోపణలు వచ్చినా క్యాష్ కొట్టి వారిని దారిలోకి తెచ్చుకుంటాడు, అంతటి ఘనుడు ఇతగాడు, ఇప్పుడు వస్తున్న అవినీతి దందా పై ఈపాటికే ప్రభు త్వంలోని ఒక ముఖ్యున్ని కలిసి పెద్ద మొత్తంలో నగదును సమర్పించి తనను ఈ అవినీతి దందా ఆరో పణల నుంచి తప్పించాలని సెటిల్ చేసుకున్నట్లు వార్తలు గుప్పుమంటు న్నాయి,పైవారే డబ్బుకు లొంగిపోతే క్రింది స్థాయి అధికారులు నోరె లబెట్టె ఇతని వ్యవహారం గమనిస్తూ ఏమి చేయలేని పరిస్థితి,ఇంకా ఇతగాడు మ రింత రెచ్చిపోయి వాహనదారుల రక్తం నిట్ట నిలువునా తాగుతాడననంలో సందేహమే లేదు, ఈ వ్యవహారం రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్తేగాని ఈ అవినీతి అధికారి బాగోతం చక్కబడవని వాహనదారులు పేర్కొంటున్నారు.

# బాలిక కుటుంబానికి పది లక్షలు ఆర్థిక సహాయం అందించిన వైస్ జగన్

## హర్షం వ్యక్తం చేసిన నూర్ బాష్ దూదేకుల సంఘం




కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: బద్వేలు సంఘటనలో మృతి చెందిన బాలిక కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆదుకున్న సందర్భంగా నూర్ బాషా దూదేకుల సంఘం కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసినట్లు నూర్ బాషా దూదేకుల సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసి డెంట్ సుంకేసుల బాదుల్లా తెలిపారు శుక్రవారం స్థానిక ఏడు రోడ్ల కూడలి వద్ద ఉన్న ఆ సంఘం కార్యాలయంలో సుంకేసుల బాదుల్లా విలేకరుల తో మాట్లాడారు అక్టోబర్ 19 తేదిన బద్వేల్‌లో మైనరు బాలిక దస్తగిరమ్మను ప్రేమోన్మాది విగ్నేష్ పాశవికంగా హతమార్చిన విషయం రాష్ట్రంలో సంచల నం రేపిన ఘటన పై జిల్లా వైస్సార్సీపీ నాయకులు ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి. మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, స్థానిక ఎమ్మెల్యే సుధా, ఎమ్మెల్సీ గోవిందరెడ్డిలు స్పందించి దస్తగిరమ్మ కు టుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యాన్ని భరోసా కల్పించి వైస్సార్సీపీ అధినేత వైస్ జగన్ దృష్టికి తీసుకొని వెళ్లి జగనన్న ను వారి ఇంటికి పిలిపించి పరా మర్శించి 10 లక్షలు ఆర్థిక సాయం చేయడం పట్ల జగనన్నకు జిల్లా వైస్సా ర్సీపీ నాయకులకు నూర్ బాష్ దూదేకుల సంఘం యావత్తు రుణపడి ఉం టుందని తెలిపారు ప్రేమోన్మాది విగ్నేష్‌ను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పగిడాలా పెద్దన్న, జిల్లా నాయకులు నాగూరుకుళాయిప్ప, అబ్దుల్ సుభాన్, కమాల్ పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన మల్లయ్య కొండ శివాలయం



తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపం లోని మల్లయ్య కొండలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం గురువారం దీపావళి పండుగ సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారికి ఆలయ ఈవో మునిరాజా, రికార్డు అసిస్టెంట్ కొండకిట్టల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జునస్వామి ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యా, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరీ మాత ఆలయం, వీరన్న గెవి, ఎలకతీర్థం, భగీరథి, వెలుగు మల్లమ్మ ఆలయాల్లో సైతం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొండకు హాజరైన భక్తులకు తాగునీరు, భోజన వసతి సౌకర్యాలపై ఆలయ ఈవో ప్రత్యేక ప్రత్యేక చర్యలు చేపట్టారు. గురువారం రాత్రి నియోజకవర్గ పరిధిలోని కళాకా౦లు శివనామ సంకీర్తన కార్యక్రమంతో మల్లయ్య కొండ మారు మ్రోగింది.

# అక్రమ ఇసుక టిప్పర్లు పోలీసులు పట్టివేత






ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె ప్రధాన రహదారి సమీపంలో శుక్రవారం అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక టిప్పర్లను ఒంటిమిట్ట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాబడిన సమాచారం మేరకు టంగుటూరు నుంచి ఎటువంటి ఆధారాలు లేకుండా అక్రమంగా నాలుగు ఇసుక టిప్పర్లు ఇసుకను తరలిస్తున్న నేపథ్యంలో ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె పరిసర ప్రాంతాలకు వెళ్లి నాలుగు ఇసుక టిప్పర్లను సీజ్ చేయడం జరిగిందని పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆనంద నిలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**- 10 కుంటల స్థలం కేటాయిస్తాం : ఎమ్మెల్యే హామీ**



మదనపల్లె, మేజర్ న్యూస్ : ధాత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆనంద నిలయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని షాజహాన్‌బాషా తెలిపారు. ఆనంద నిలయంలో గురువారం రాత్రి దీపావళి పర్వదినం జరుపుకున్నారు. వృద్ధులకు, ధాత్రి సిబ్బందికి నూతన వస్త్రాలు టపాసులను అందజేశారు. వృద్ధులు, సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే తెలియజేశారు. వృద్ధులకు ధాత్రీ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ధాత్రీ సంస్థకి స్థలం కావాలని ధాత్రీ సభ్యులు వినతిపత్రాన్ని అంద జేయగా డాక్టర్ స్వాతి చక్రపాణి అడిగిన మరుక్షణమే 10 కుంటలు బి.కె.పల్లి నందు అందిస్తామని, మహిళా ఉపాధి ప్రాంగణం ఏర్పాటు చేసి ఆ చుట్టుపక్కల ఉన్న మహిళలకు ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేయమని సూచించారు. కార్యక్రమంలో ధాత్రి ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ శంకారపు స్వాతి, చక్రపాణి, బెస్త సంఘం అధ్యక్షులు రమణ, కో-ఆర్డినేటర్ శంకరయ్య, టీచర్ బి.వి. రమణ, అక్షరధాత్రి స్టడీ సెంటర్స్ టీచర్స్ పాల్గొన్నారు.

# కోడి పందెం రాయుళ్ళ అరెస్ట్

కలికిరి మేజర్ న్యూస్ : కోడి పందెం ఆడుతున్న 12 మంది కోడి పందెం రాయుళ్లను అరెస్ట్ చేసినట్లు సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు. పోలీసులు కథనం మేరకు గురువారం మధ్యాహ్నాం కలికిరి మండలం, చీకటిపల్లి పంచాయతీ, రంగనాథపురం సమీపంలో కోడి పందెం జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు రాయచోటి డి.ఎస్.పి ఆదేశాల మేరకు, కలికిరి అప్ గ్రేడ్ పోలీస్ ఇన్స్పెక్టర్ కే .రెడ్డి శేఖర్ రెడ్డి సిబ్బంది కోడి పందెం ఆడుతున్న వారిని చుట్టు ముట్టి 12 మందిని పట్టుకొనగా, కొంత మంది పారిపోయినట్లు, పట్టుబడిన వారి వద్ద నుంచి 09 పందెం కోళ్ళు, నగదు 19,990/- రూపాయలు 25 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కలికిరి మండలంలో జూదం, కోడి పందాలు నిర్వహిస్తే చట ట్రప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన ఓ ప్రకటనలో హెచ్చరించారు.

# షూటింగ్ బాల్ జిల్లా ఎంపికలు

రామాపురం మేజర్‌న్యూస్ : రామాపురం మండలం బీసీ కాలనీ వద్ద బాలుర గురుకుల పాఠశాల గ్రౌండ్ నందున ఈనెల 3 వ తేదీన ఆదివారం సీనియర బాలురు షూటింగ్ బాల్ జిల్లా జట్టును ఎంపిక చేయునున్నట్లు ఉమ్మడి జిల్లా వైయస్సార్ కడప షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి బి అనిల్ కుమార తెలిపారు. సెలక్షన్లకు వచ్చేవారు వారి ఆధార్ కార్డు తీసుకొని రావాల్సిందిగా ఉంటుంది మరింత సమాచారం కోసం 9391835714ఈ నెంబర్‌ని సంప్రదించాలని కోరారు.

# ఉపవాస ప్రార్ధన క్రైస్తవులకు అల్పాహారం వితరణ



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని పురాతన టిసిసి టౌన్ చర్చిలో ఉపవాస ప్రార్థన సందర్భంగా బిజెపి మహిళా నాయకురాలు మెరుగు అరుణకుమారి క్రైస్తవ మహిళలకు ఉదయం అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీస్తు భోధనలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో నడచి కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘ పెద్ద మనుస్యులు, సభ్యులు సంఘ సెక్రటరీ బరిగెల రాజు తదితరులు పాల్గొన్నారు.

# వృషభాచలేశ్వర స్వామి ఊరేగింపు



వేంపల్లె, మేజర్ న్యూస్: స్థానిక ఎద్దుల కొండపై వెలసిన శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామి ఊరేగింపు వైభవంగా నిర్వహించినట్లు ఇఓ విశ్వనాథ రెడ్డి అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత వృషభాచలేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను పురవీధుల గుండా ఊరేగించారు. అర్చకులు హరిప్రవీణ్ ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు కొబ్బరికాయలను కొట్టి స్వామి వారి ప్రసాదాన్ని సమర్పించారు. ఆలయ సిబ్బంది లక్ష్మీరెడ్డి, దాసిరెడ్డి, రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగు సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పట్టణ కమిటీ మహాసభలు జయప్రదం చేయాలని: సిపిఎం




జమ్మలమడుగు రూరల్ మెజర్ న్యూస్: నవంబర్ 19,20 తేదీలలో సిపిఎం జమ్మలమడుగు పట్టణ మహాసభలు రెండు రోజుల పాటు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని లిసీపీఎం పట్టణ కార్యదర్శి జి ఏసుదాస్‌లి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలలో పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కోసం వెనుకబడిన ప్రాంతాలకు నిధులు నికరజలాలు పరిశ్రమల కోసం రాబోయే కడప జిల్లా మహాసభలలో చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా ర్యాలీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని జిల్లా కమిటీ నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. లిపట్టణ , జిల్లా మహాసభలు జయప్రదానికి సహాయ సహకారాలు అందించాలని ఆయన పట్టణ ప్రజానీకానికి పిలుపునిచ్చారు అంతేకాక సూపర్ సిక్స్ హామీల అమలుపై శ్రద్ధ చూపాలనీ తెలుపుతూ ఎన్నికల ముందు టిడిపి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై శ్రద్ధ పెట్టడంలో విఫలం కనిపిస్తుందని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలలో లిరైతులకు పెట్టుబడి సహాయం రూ.20 వేలు, తల్లికి వందనం , విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, యువతకి నిరుద్యోగ భృతి , గృహ మహిళలకి నెలకి 1500, ఉచిత బస్సు సౌకర్యంలి పై స్పష్టత లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత ఇసుక విధానంలో కూడా ఆచరణలో చాలా గందరగోళం ఉన్నదని ఆయన తెలిపారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలోనే పయనిస్తున్నారని ప్రజల గమనిస్తున్నారని ఆయన తెలిపారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం గతంలో దీక్షలు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కేంద్రంలో ఎన్డీఏ లో భాగస్వామ్యం అయినా కూడా వెనుకబడిన ప్రాంతాలకు నిధులు పరిశ్రమలు తీసుకురావడంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఏ.వినయ్ కుమార్ డి.విజయ్ వై.అబ్రహం పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దీపావళి వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో మరియు ఆయా గ్రామాల్లోని ప్రజలు, గురువారము అంగరంగ వైభవంగా దీపావళి వేడుకలు పద్మాలయ వారి కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. వాటిలో భాగంగా ప్రతి ఇంటి ముంగిట మరియు బంగారు దుకాణాదారులు, వస్త్రదుకాణదారులు, కిరాణాషాపు దారులు తదితర వ్యాపార దుకాణదారులు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి,ఆయా దుకాణాల్లో శ్రీ లక్ష్మి దేవి మాతకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. భారీ ఎత్తున టపాసులు కాలుస్తూ సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పెద్దఎత్తున పండుగ వాతావరణం నెలకొంది.

# ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం

## ఘనంగా జండా ఆవిష్కరణలు



కలసపాడు, మేజర్‌న్యూస్: 105 సంవత్సరాలుగా అనేక కార్మిక చట్టాల రూపకల్పనలో ప్రధాన పాత్ర వహించిన ఘనత ఏఐటియుసిదే ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 105వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కలసపాడు అంబేద్కర్ సర్కిల్లో కార్మికులతో కలిసి ఏఐటియుసి జెండాలను ఘనంగా ఆవిష్కరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మండల నాయకుడు గుడిమే సునీల్ విద్యుత్ సబ్ ఇంజనీర్ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఆనాటి నుండి 105 సంవత్సరాలుగా కార్మిక వర్గ పోరాటాలకు దిక్సూచిగా పోరాటాలు నిర్వహిస్తూ సుమారు 36 కార్మిక చట్టాల రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషించిన ఘనత ఏఐటీయూసీదే అని వారు తెలిపారు. కానీ నేడు అనేక సంవత్సరాలుగా రక్త తర్పనాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఎన్డీఏ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కుదించే ప్రయత్నం చేస్తున్నదని ఇలాంటి సమయంలో కార్మిక వర్గం మరింత బలమైన పోరాటాలకు సిద్ధం కావాలని వారు కోరారు. ఈ జెండా ఆవిష్కరణలో ఈ కార్యక్రమంలో ఏ ఈ బ్రహ్మానందరెడ్డి. రాయప్ప. నారాయణ, సుబ్బయ్య. లక్ష్మమ్మ. కళావతి. ఆదిలక్ష్మి. నవీను, ప్రజలు పాల్గొన్నారు.

# కడప ఉక్కు సాధనే లక్ష్యంగా పోరాటాలు సాగిస్తాం

## డివైఎఫ్‌వై




జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్ : రాబోవు రోజులలో కడప ఉక్కు సాధననే లక్ష్యంగా యువతను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని డి వై ఎఫ్ వై జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ తెలిపారు. డి వై ఎఫ్ వై వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జమ్మలమడుగు లో ముద్దనూరు రోడ్డులో డి వై ఎఫ్ వై స్థూపం వద్ద జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అని అన్నారు.ముఖ్యమంత్రులు మారుతున్నారు కానీ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణ జరగడం లేదు అన్నారు.ముఖ్యమంత్రులు వేసిన శిలా ఫలకాలు సమాధి రాళ్ళు లాగా వెక్కిరిస్తున్నాయి అన్నారు.వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధి పరిశ్రమలు లేక ఇతర దేశాలకు,రాష్ట్రాలకు వలసలు పోతున్నారు అన్నారు.యువతకు ఉద్యోగాలు కలగాలంటే,రాయలసీమ అభివృద్ధి చెందాలంటే కడప ఉక్కు పరిశ్రమే ఏకైక మార్గం అన్నారు.కేంద్ర ప్రభుత్వం కడప ఉక్కు వైపు చూడకుండా నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో కీలక పాత్ర లో వుంది కాబట్టి కేంద్రం పైన ఒత్తిడి తీసుకువచ్చి కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నాం అన్నారు.రాబోవు రోజులలో అమరుల త్యాగాల స్ఫూర్తితో కడప ఉక్కు కోసం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం డివైఎఫ్‌వై జెండా చేతపట్టి పోరాటాలను నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు ఎల్లయ్య, తులసిశ్వర్ యాదవ్,పట్టణ నాయకులు కృష్ణా రెడ్డి, సురేష్, వంశి, సూరి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



కాశినాయన, మేజర్‌న్యూస్: కాశినాయన మండలం ఓబులాపురం సాగిలేరు నది ఒడ్డున వెలసిన వివేకానంద ఆశ్రమంలో కర్నాటి దంపతులు కర్నాటి వెంకటరెడ్డి కర్నాటి శ్వేతారెడ్డి వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు బద్వేల్ తెలుగుదేశం పార్టీలో తన అంటూ గుర్తింపు ఏర్పాటు చేసుకొని చెరగని ప్రేమను నిలుపుకున్న కర్నాటి శివారెడ్డి గారు తన ప్రజా జీవితంలో శివారెడ్డి అంటే ప్రజల మనిషి ప్రజల కోసమే పుట్టి పెరిగిన వ్యక్తిగా గుర్తింపు పొందినాడు శివారెడ్డి గారు మరణించి దాదాపు రెండు దశాబ్దాలు దాటిన నేటికీ కూడా ఆయన పేరు ఈ తరాని యువతకు ఎంతో స్ఫూర్తిగా నిలుస్తుంది కర్నాటి శివారెడ్డి గారంటే పేదల నాయకుడు బడుగు బలహీన నాయకుడు కుల మతాలకు అతీతంగా రాజకీయ నాయకుడు మన శివారెడ్డి గారు ఈ కార్యక్రమంలో బద్వేల్ తెలుగుదేశం పార్టీ నాయకుడు కర్నాటి వెంకట్ రెడ్డి, కడప జిల్లా మాజీ పార్లమెంటు అధ్యక్షురాలు కర్నాటి శ్వేతారెడ్డి, అక్కంపేట గోపాల్ రెడ్డి, ఉప్పలూరు పీరా రెడ్డి ,బ్యాంకు సుబ్బారెడ్డి ,సుబ్బారెడ్డి ,వెంకటరెడ్డి ,రమణయ్య యాదవ్, బాలకృష్ణ యాదవ్, షరీఫ్, శేషారెడ్డి బోయిల్లా, జోగేశ్వరరావు,సిలార్ ,పలువురు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ఖాజీపేట అయ్యప్ప గుడిలో స్వాములకు సేవ సు'భిక్ష'



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలంలో దాదాపు 8 సంవత్సరాల సంవత్సరాల కిందట అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మాణానికి పునాది రాయి వేశారు. దేవస్థాన చైర్మన్ పివి కృష్ణారెడ్డి, గురుస్వాములు రాఘవరెడ్డి మరియు కమిటీ వారు మిత్రులు గ్రామ గ్రామాన తిరిగి చందాలు పోగుచేసి దాదాపు ఒక కోటి యాభై లక్షల రూపాయలతో గుడి నిర్మాణం పూర్తి గావించారు. కార్తీక మాసం మొదలవుతున్న శుభదినాన మాలాధారులు నేటితో మొదలుపెట్టి మండల కాలం పాటు దీక్షలు చేపడతారు . మిగతా దేవతామూర్తుల ను ఆరాధిస్తూ చేపట్టే దీక్షల కంటే ఎంతో కఠినమైనది ఈ అయ్యప్ప దీక్ష. దీక్ష మొదలైనప్పటి నుండి పూర్తయ్యే వరకు ఏకభుక్తం మాత్రమే చేయాలి. ఇంట్లో మండల కాలం పాటు నియమ నిష్ఠలతో ఆహారాన్ని తయారు చేయడం కుదరకపోవచ్చు. కొందరు స్వాములకు ఉద్యోగ ఉపాధి వివిధ పనుల నిమిత్తం వెళ్ళవలసి వస్తుంది. అటువంటి స్వాములు బిక్ష కొరకు ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. అలాంటి స్వాముల కోసం ఖాజీపేట అయ్యప్ప స్వామి దేవస్థానం వారు ఉచిత భిక్షను అందిస్తున్నారు. ఈ ఆలయం ద్వారా ఈ సంవత్స రం ఇప్పటికే 400 మందికి పైగా మాలాధారణ గావించారు. ఈ ఆలయం నందు మండల కాలం పాటు స్వాములకి ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు భిక్షను అందిస్తున్నారు సుమారు 200 మంది పైగా స్వాములు ప్రతిరోజూ ఇక్కడ బిక్షను ఆరగిస్తున్నారు కార్తీక మాసంలో ఈ సంఖ్య మరింతగా పెరగవచ్చని అంచనా ఈ బృహత్తర కార్యక్రమానికి మంచి మనసుతో భక్తులు దాతలు వివిధ రూపాల్లో సహకరిస్తున్నారు నవంబరు 16వ తేదీన శబరిమలలో అయ్యప్ప స్వామి ఆలయాన్ని తెరచి పడిమెట్ల పూజని నిర్వహించనున్న తరుణంలో ఇక్కడ వెలసిన అయ్యప్ప స్వామి గుడిలో సైతం వేలాదిమంది అయ్యప్పస్వాములు , భక్తుల మధ్య వైభవోపేతంగా పడిమెట్ల పూజను నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు ఆలయ చైర్మన్ తెలిపారు.

**రాఘవరెడ్డి గురుస్వామి :**

కఠిన నియమాలతో కూడిన అయ్యప్ప దీక్షను భక్తిశ్రద్ధలతో కొనసాగించటం చాలా ముఖ్యం. అయ్యప్ప దీక్షలో మనిషిలో భక్తి భావం కలిగి శారీరకంగా మానసికంగా మార్పులతో పరిపక్వత చెందుతారు. కులం మతం పేద ధనిక అనే తేడా లేకుండా అందరం సమానం అనే భావన కలుగుతుంది. భక్తి భావాన్ని మనసులో నింపుకొని కఠిన నియమాల్ని కొనసాగిస్తూ మండల దీక్షను పూర్తి చేసి ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్ర చేయడం చాలా ముఖ్యం.

**పీవీ కృష్ణారెడ్డి ఆలయ చైర్మన్ :**

దాతల దాతృత్వంతోను తోటి మిత్రుల కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో దాదాపు కోటీ యాభై లక్షల రూపాయలతో అయ్యప్ప దేవస్థానాన్ని నిర్మించి, ఆలయ నిర్వహణలోనూ అందరి సహాయ సహకారాలను మరువలేము. మొదటగా మిత్రుల కమిటీ సభ్యుల సహకారంతో మొదలైన ఉచిత బిక్షా కార్యక్రమం ఇప్పుడు దాతల సహకారంతో ముందుకు వెళ్తున్నాము అయ్యప్ప మాలధారులకు ప్రతి సంవత్సరం కార్తీకమాసం నుండి మండల కాలం పాటు బిక్షం ఏర్పాటు చేయడం అన్నది కొనసాగుతోంది మాల ధరించి ఇంట్లో బిక్ష చేయుటకు అవకాశం లేని స్వాములు దేవస్థానం నందు భిక్షను స్వీకరించవలసిందిగా కోరుతున్నాము ఇందుకు సహకరిస్తున్న దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# ఘనంగా ఉప్పలూరు పునీత అంతోని చర్చి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



కాశినాయన, మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలోని ఉప్పలూరు గ్రామంలోని పునీత అంతోని చర్చి ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మైదుకూరు విచారణ గురువు రెవరెండ్ ఫాథర్ బల్లారపు ఆశీర్వాదం గారు తన స్వగ్రామంలో జరిగిన మొదటి సంవత్సర వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు అనంతరం ఫాథర్ ఆశీర్వాదం మాట్లాడుతూ దైవ ఆశీస్సులు మనకు ఎల్లప్పుడూ ఉండాలంటే తండ్రి అయిన దేవునికి మరియ మాతకు విధేయులుగా జీవించాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా ప్రథమ వార్షికోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారని ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి పునీత అంతోని చర్చి మొదటి వార్షికోత్సవంలో పాల్గొని సంఘీ భావం తెలుపడంతో పాటు ప్రజలు పలు గ్రామాల నుండి వచ్చి భక్తి శ్రద్ధలతో మేరీమాత కు, పూజలు చేశారు ఉప్పలూరు గ్రామస్తులు వార్షికోత్సవం సందర్భంగా ఎంతో ఆసక్తితో విశ్వాసంతో గ్రామ ప్రజలందరూ కలిసి ఎంతో సంతోషకరమైన వాతావరణంలో గురువుల నుండి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పలూరు స్వగ్రామంలో మైదుకూరు విచారణ గురువు రేవరెండ్ ఫాథర్ బల్లారపు ఆశీర్వాదం గారిని గ్రామస్తులు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు ఆశీర్వాదం స్వామి గారిని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గురువులు ఫాదర్ ఈరి బాలస్వామి, ఓ సి డి సభ గురువు ఫాదర్ సుభాష్ చర్చ్ వార్షికోత్సవం సందర్భంగా చక్కని సందేశాన్ని అందించారు మైదుకూరు విచారణ ఫాదర్ ఆశీర్వాదము గారితో పాటు రెవ రెండ్ సిస్టర్ మేరీ బర్త్, సహాయ రాణి,లకు శాలువా పూలమాలలతో అందరు గురువులకు సిస్టర్లకు గ్రామ ప్రజలు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు గత ఏడాది చర్చి ఓపెనింగ్ లో తమ స్తోమతను బట్టి అందించిన సహాయ సహకారాలను అందించిన కతోలిక భక్తులు క్రైస్తవులకు అభినందించారు.అనంతరం ఉప్పలూరు వాస్తవ్యుడు, బల్లారపు ప్రభాకర్ కండక్టర్ వృత్తి నుండి రిటైర్ అయిన సందర్భంగా రెవరెండ్ ఫాదర్ ఆశీర్వాదం ఫాదర్లు ఈరి బాలస్వామి సుభాస్, ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి ఓద్దేపోగు యోహాను, బళ్ళారపు లాజరు, ఉపదేశులు, కే విజయ రాజు ఉపదేశి సాల్మన్ పలు గ్రామాల నుండి ప్రజలు పాల్గొన్నారు పూజ అనంతరం బళ్లారపు దేవదానం, (పోలీసు),బల్లరపు దేవదాస్ వారి కుటుంబ సభ్యులు సహపంక్తి భోజన ఏర్పాట్లు చేశారు.

